RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 08 నవంబర్ 2025 శనివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:134



# ప్రజాబలం

08 నవంబర్ 2025 శనివారం


## పీఓకే దిశగా అడుగులు పడుతున్నాయా..

దేశ విభజన సమయంలో అప్పటి కశ్మీర్ రాజు హరిసింగ్ తన రాజ్యాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసేందుకు పలు ప్రయత్నాల తర్వాత అంగీకరించారు. ఆ ప్రక్రియ సాంకేతికంగా పూర్తియింది. కాని వాస్తవ స్థితిని చూసినపుడు, కశ్మీర్‌లో కొంత భాగం పాకిస్థాన్ ఆక్రమణకు గురై ఇప్పటికీ వారి అధీనంలోనే ఉంది. ఈ భాగం, ఆ భాగం అని గాక మొత్తం కశ్మీర్ ప్రశ్నపై రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధాలలో ఏమీ తేలలేదు. భారత సైన్యం తూర్పు పాకిస్థాన్‌ను విడదీసి అక్కడి పాకిస్థాన్ సైన్యాన్ని పెద్ద సంఖ్యలో బందీగా పట్టుకున్నపుడు, పిఒకెను మనకు వదలుకున్నట్లయితేనే ఆ బందీలను వదలగలమనే షరతు విధించవలసిందనే అభిప్రాయం ఒకటుంది. ఎందుకైతేనేమి అది జరగలేదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం, కశ్మీర్ సరిహద్దు వివాద పరిష్కారంపై చర్చలు జరిగాయి గాని, పిఒకెను సైనికంగా స్వాధీన పరచుకోవడమనే అంశం అజెండా పైకి రాలేదు.నరేంద్ర మోడీ అధికారానికి వచ్చినప్పటి నుంచి పిఒకె స్వాధీనం ప్రస్తావనలు వస్తున్నాయి. ఎప్పటికైనా ఆ పని చేస్తామంటున్నారు. ఆయన నాయకత్వాన గత ప్రధాని వాజపేయికి మించి తీవ్ర జాతీయవాద వైఖరిని అవలంబిస్తున్నందున అటువంటి ప్రస్తావనలు సహజమనాలి. ఆ ధోరణికి అనుగుణంగానే ఆయన ప్రభుత్వం, కశ్మీర్ వివాదమంటూ అసలు ఏమీ లేదని, దానిపై పాకిస్థాన్‌తో చర్చించవలసింది కూడా ఏమీ లేదని, చర్చించటమంటూ ఉంటే వారు పిఒకెను మనకు వశపరచటం గురించి మాత్రమేనని అంటూ వస్తున్నది. అందుకు పొడిగింపుగా మాట్లాడుతూ, మనమే ఒక రోజు ఆ భూభాగాన్ని స్వాధీనపరచుకోగలమని చెప్తున్నది. దీనంతటిలోని సాంకేతికతలను అట్లుంచితే, ఆచరణకు సంబంధించిన ప్రశ్నలు కొన్నింటిని గమనించవలసి ఉంటుంది. ఆ విధమైన ఆక్రమణ సాధ్యమా అన్నది ఒక ప్రశ్న కాగా, ఒకవేళ ఆక్రమించినా దానిని అధీనంలో ఉంచుకుని నియంత్రించగలరా అన్నది మరొక ప్రశ్న. యుద్ధాలు, ఆక్రమణలు, నియంత్రణలు అనే మూడు కూడా ఆషామాషీ విషయాలు కావు. అందువల్ల ఆవేశంతోగాక జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంటుంది. మొదట యుద్ధం మాట చూస్తే, పాకిస్థాన్ కన్న ఇండియా చాలా శక్తివంతమైనదని వేరే చెప్పనక్కరలేదు. కాని ఇరువురికి అణ్వస్త్రాలు ఉండటం విస్మరించలేనిది. పాకిస్థాన్ 'న్యూక్లియర్ విధానం' ప్రకారం, తమ భూభాగానికి, భౌగోళిక సమగ్రతకు ముప్పు ఏర్పడినట్లయితే అణ్వస్త్రాలు ఉపయోగిస్తారు. ఆ పని నిజంగా జరుగుతుందా అనేది వేరే విషయం. కాని, జరగదని కూడా ఎవరూ హామీ ఇవ్వలేరు. ఒకసారి తూర్పు పాకిస్థాన్‌ను కోల్పోయిన తర్వాత, మరొక భూభాగాన్ని పోగొట్టుకునేందుకు సిద్ధపడటం తేలిక కాదు. అందువల్ల, పిఒకెను స్వాధీనపరచుకునే లక్ష్యంతోనే యుద్ధమన్నది తేలిక కాదు. ఆ స్థాయి యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా జోక్యమన్నది సరేసరి. పిఒకె స్వాధీనం జరుగుతుందని వాదన కోసం ఒప్పుకుంటే, అపుడు నియంత్రణ ప్రశ్న ముందుకు వస్తుంది. స్వాధీనం తక్షణం జరిగేది కాగా, నియంత్రణ దీర్ఘకాలికం. అందులోని సాధకబాధకాలేమిటి? కశ్మీర్ లోయ భూభాగం 15 వేల చదరపు కిలోమీటర్లకు పైగా ఉంది. పిఒకె వైశాల్యం అంతకు రెట్టింపు కన్న ఎక్కువ. జనాభా ఇక్కడ సుమారు కోటీ 80 లక్షల కాగా, అక్కడ దాదాపు 55 లక్షలు. వీరంతా ముస్లింలే. ఇటు వైపు భూభాగం ఏ విధంగానైతే కొండలు, లోయలు, నదులతో సంక్లిష్టమైనదో, అటువైపుది బహుశా అంతకన్న సంక్లిష్టమైనది. ఇటువైపు గలవారికి మన పట్ల ప్రేమ, విధేయత అన్నవి లేవనుకుంటే, వారికీ లేవు. వీరు నిరసనలకు, తీవ్రవాద చర్యలకు పాల్పడుతున్నారనుకుంటే, అటువైపు వారు అందుకు తోడవుతారు. అటువైపు వారికి పాకిస్థాన్ పట్ల కొంత నిరసన ఉండవచ్చు. దాని అర్థం ఇండియాను ప్రేమిస్తున్నారని కాదు. వీరూవారు కలిస్తే కశ్మీరీ జాతి మొత్తంగా స్వతంత్ర భావనలు బలపడి, రెండు దేశాలతో సంబంధం లేని విధంగా స్వతంత్ర కశ్మీర్ ఆలోచనలు తలెత్తగల అవకాశం ఎంతైనా ఉంటుంది. రెండు కశ్మీర్‌లను ఆనుకుని ఉత్తరాన, పడమరన అఫ్ఘానిస్థాన్‌తోపాటు మధ్య ఆసియా ముస్లిం దేశాలు విస్తరించి ఉన్నాయి. వాటన్నింటా ఇస్లామిస్ట్ తీవ్రవాద సంస్థలున్నాయి. లోగడ ఒక దశలో ఆ సంస్థలు కొన్ని కశ్మీర్‌ను ఇండియా నుంచి విముక్తం చేయగలమని ప్రకటించి అక్కడి సంస్థలకు ఆయుధాలు, నిధులు, శిక్షణలు కూడా ఇచ్చాయి. మధ్య ఆసియాలోని ఇస్లామిస్ట్ తీవ్రవాదం కొన్ని దశాబ్దాలుగా అంతులేకుండా పెచ్చరిల్లుతూనే ఉంది. సమయానుసారంగా ఆ ధోరణులకు ఆ ప్రాంతపు దేశాలలోపాటు, తమ వ్యూహాత్మక క్రీడల కోసం అగ్రరాజ్యాలూ ప్రోత్సాహం ఇస్తూనే ఉన్నాయి ఇప్పటికే కశ్మీర్‌లో మన బలగాలు కొన్ని లక్షలు మోహరించి ఉన్నట్లు అంచనా. పిఒకె స్వాధీనం తర్వాత మరెన్ని మోహరింపులు అవసరం కావచ్చు? ఎంతకాలం? అట్లయినా పిఒకె శాశ్వతంగా భారతదేశంలో ఉండిపోగలదనే హామీ ఉంటుందా? కశ్మీర్ విషయమై నెహ్రూ తప్పు చేసారనేది. ఈ మాటను ప్రధాని మోడీ అక్టోబర్ 31న సర్దార్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఆయన 'ఐక్యతా విగ్రహం' వద్ద ప్రసంగిస్తూ మరో మారు అన్నారు. కశ్మీర్ సంస్థానం మొత్తాన్ని భారత్‌లో విలీనం చేయాలన్నది పటేల్ ఆకాంక్ష కాగా, అందుకు నెహ్రూ అడ్డుపడ్డారని ఆరోపించారు మోడీ. దేశ ప్రజలపై గాంధీజీ, నెహ్రూల ప్రభావం ఇప్పటికీ తగినంత ఉన్నందున, దానిని దెబ్బ తీస్తూపోతే ఆ మేరకు తమ ప్రభావం ఇంకా వ్యాపిస్తుందన్నది సంఘ్ పరివార్, బిజెపిల వ్యూహం. అందుకోసం ఆ ఇరువురిపై రకరకాలుగా ఆరోపణలు, విమర్శలు తరచు చేస్తూ వస్తున్నారు. గాంధీజీపై విమర్శల పట్ల వ్యతిరేకత పెరుగుతుండటంలో ఆయనను పక్కన ఉంచి, నెహ్రూపై ఆరోపణలు పెంచుతున్నారు. గాంధీజీ, నెహ్రూలు విమర్శలకు అతీతులని కాదు. కాని ఆరోపణలు, విమర్శలు ఎవరు ఎవరిపై చేసినా అందుకు ఆధారాలుండాలి. ఆ విధంగా చూసినపుడు కశ్మీర్ విషయమై నెహ్రూ, పటేల్ పాత్రలు తెలుపు, నలుపు పద్ధతిలో గిరిగీసినట్లేమీ లేవు. పటేల్ జీవిత చరిత్రను, రికార్డులు, వ్యక్తిగత లేఖలు, ఇంటర్వ్యూల ఆధారంగా అతి సమగ్రంగా రచించిన వాడు, గాంధీజీ మనుమడైన రాజ్‌మోహన్ గాంధీ. ఆయన తను పేర్కొన్న ప్రతి అంశానికి ఆధారాలను ఉదహరించారు. వాటిని గమనించినపుడు ప్రధాని మోడీ వాదనలు పరిశీలనకు నిలవవు. కేవలం నెహ్రూను కించపరచి, దేశ ప్రజల దృష్టిలో తన విలువను తగ్గించి, బిజెపి భావజాలానికి అనుకూలుడని తాము భావించే పటేల్‌ను పైకెత్తటం కోసం ఆ విధంగా మాట్లాడుతున్నట్లు అర్థమవుతుంది. కశ్మీర్ తోపాటు గల దేశ విభజన విషయంలోనూ నెహ్రూ, పటేల్ వైఖరుల గురించి వారు ఇదే విధంగా ప్రచారాలు చేస్తున్నారు. పటేల వ్యక్తిగత కార్యదర్శి, సన్నిహిత సలహాదారు అయిన వి. పి. మెనన్ రాసిన 'ద ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఇన్ ఇండియా', వి. శంకర్ రచన 'మై రెమిని సెన్సెస్ ఆఫ్ సర్దార్ పటేల్' వంటి గ్రంథాలను చదివితే కశ్మీర్‌పట్ల ఎవరి వైఖరి ఏమైనదీ స్పష్టమవుతుంది. ముస్లింలు ఆధిక్యతలో గల కశ్మీర్ విషయమై పటేల్ ఆసక్తి చూపకపోవటం దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించిన తర్వాత కూడా 1947 సెప్టెంబర్ 13 వరకు కొనసాగింది. ఆయన ఆ రోజు రక్షణ మంత్రి బల్ దేవ్ సింగ్‌కు లేఖ రాస్తూ, "ఒకవేళ (కశ్మీర్) వేరే డొమినియన్ (పాకిస్థాన్ అని భావం) లో చేరదలచుకుంటే" ఆ వాస్తవిక స్థితిని తాను గుర్తించగలనని చెప్పారు. తర్వాత అదే రోజు మధ్యాహ్నం, జునాగఢ్ విలీనాన్ని పాకిస్థాన్ అంగీకరించిన తర్వాతనే పటేల్ వైఖరి మారింది. జునాగఢ్ సంస్థాన పాలకుడు ముస్లిం, అక్కడి ప్రజలు మెజారిటీ హిందువులు. అటువంటి సంస్థానం పాకిస్థాన్‌లో విలీనమైనపుడు, హిందూ పాలకుడు, మెజారిటీ ప్రజలు ముస్లింలు అయిన కశ్మీర్‌ను ఇండియాలో ఎందుకు విలీనం చేసుకోరాదన్న నిర్ణయాన్ని పటేల్ అపుడు మాత్రమే తీసుకున్నారు. ఇందుకు భిన్నంగా, తమ పూర్వీకుల జన్మభూమి అయిన ఆ సుందర దేశాన్ని వదలుకోవటం నెహ్రూకు ఎప్పుడూ ఆమోదయోగ్యం కాలేదు. తన మిత్రుడైన షేక్ అబ్దుల్లా తోడ్పాటుతో కశ్మీర్ విలీనానికే నిరంతరం ప్రయత్నించారు. అందువల్ల, ఇటువంటి పలు పరిణామాలను విస్మరిస్తూ ప్రస్తుత రాజకీయాల కోసం చరిత్రను వక్రీకరించటం తగిన పనికాదు.

## విద్యాసంస్థల బస్సుల్లోని భద్రతా లోపాలను తక్షణం సవవరించాలి

ఏలూరు విద్యాసంస్థల బస్సులోని భద్రతా లోపాలను తక్షణం సవరించకపోతే కఠిన చర్యలు తప్పవని విద్య సంస్థల యాజమాన్యాలను ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ హెచ్చరించారు. పట్టణంలోని విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు మరియు ప్రతినిధులతో కరీమ్ చొదిమెళ్లలోని కార్యాలయములో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కమిషనరువారు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న అన్ని విద్యాసంస్థల బస్సుల్లో ఉన్న అన్ని భద్రతా లోపాలను ఈ నెల 10 వ తేదీ లోగా సవరించుకోవాలన్నారు, తదనంతరమే విద్యార్థులను తరలించాలని కరీమ్ అన్నారు. బస్సుల్లో సవరించుకోవాల్సిన భద్రతా లోపల నోటీసులను వారికి అందించారు. ఈ నెల 11 వ తేదీ నుంచి వాహన తనిఖీ అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో ప్రతి యొక్క పాఠశాల, కళాశాల బస్సులను క్షుణ్ణముగా తనిఖీ చేస్తారన్నారు. తనిఖీలో భద్రతా లోపాలు బయట పడితే సీజ్ చేయడముతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 185ఉ ఏపి ఎంవిఐ రూల్ ప్రకారం నిబంధనలను ఖచ్చితముగా పాటించాలన్నారు.

## నా రాజీనామా కు కారణం కూడా అదే...

### ఇప్పుడు ఎమ్మెల్యే తెర వెనుక రాజకీయం, కిబాల అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించాలి మున్సిపల్ భూమి రక్షణకై జేఏసీ ఏర్పాటు చేయాలి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

జగిత్యాల, పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ? నిజాలు తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ఆరోపించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విలేకరుల సమావేశం నిర్వహించారు. పట్టణంలో సంచలనంగా 100 కోట్ల భూకబ్జా ఆరోపణలపై శ్రావణి స్పందించారు. తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడే పెట్రోల్ పంపు భూకబ్జా విషయంలో మాట్లాడితే తనను టార్గెట్ చేశారన్నారు. ఒక దశలో చైర్పర్సన్ గా తన రాజీనామాకు ఈ పెట్రోల్ పంపు వ్యవహారమే కారణమని అన్నారు. గతంలోనే రెండు మూడు సందర్భాల్లో తన రాజీనామా కు ముందు ఆ తర్వాత కూడా తాను మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంప్ వ్యవహారం పై విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు.యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందని ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. ఒక దశలో మొదలుపెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేసారని, కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు అప్పుడున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నన్ను నడిరోడ్డు పైన నిలబెట్టి ఇది మా వ్యక్తిగత విషయం నువ్వు తలదూర్చకని ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశిస్తూ మాట్లాడారు నిజాలు తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారు.1948 సెప్టెంబర్ 17 న నిజాం పాలనా ముగిసి 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఏ విధంగా తెరపైకి వచ్చిందో అర్థం కావడం లేదు అన్నారు.ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై పొలిటికల్ ప్రెజర్ ఉందని సందేహాత్మకంగా ఉన్న కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేశారు. తాను చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్ లో లభించలేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని అయితే మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైతే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేఏసీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్న సహకారం ఉంటుందని తెలిపారు. ఇక ఇటీవల అర్బన్‌ప్రాన్ఘ డెవలప్మెంట్ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధి చేయండి హర్షిస్తాం కానీ మందికి పుట్టిన పిల్లల్ని తమ పిల్లలని చెప్పుకోవడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు ఎంపీ అరవింద్ అన్న కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, సాంబారి కళావతి, సిరికొండ రాజన్న, గాదాసు రాజేందర్, మర్రిపల్లి సాగర్, ఇట్యాల రాము, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, బద్దెల గంగరాజం మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ తానా అంటే..కిషన్ రెడ్డి తందాన అంటారు

హైదరాబాద్ గాంధీభవన్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

11 వ తేదీ జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలుస్తుంది. ఆ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి కి చాలెంజ్ చేస్తున్ననని అన్నారు.

పార్లమెంట్ లో చేసిన సహాయం కు కేసీఆర్ కు గురు దక్షిణ కింద వారి అభ్యర్థిని బలిస్తున్నారు. 2018 ఎన్నికల్లో, బిఆర్ఎస్-68,979, కాంగ్రెస్-52,975, బీజేపీ-8,517.

2023 ఎన్నికల్లో, బిఆర్ఎస్-80,549, కాంగ్రెస్-64212, బీజేపీ-25866.

2024 పార్లమెంట్ ఎన్నికల్లో, కాంగ్రెస్ కు 89,705 ఓట్లు రాగా బీజేపీ-64,673, బిఆర్ఎస్-18,405.

2023 శాసన సభ ఎన్నికల్లో, బీజేపీ 25 వేల ఓట్లు సాధిస్తే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో, అదే శాసభ సభ నియోజకవర్గం నుండి 64 వేల ఓట్లు బీజేపీ కి ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

2023 శాసన సభ ఎన్నికల్లో 80 వేల ఓట్లు వస్తె పార్లమెంట్ లో బిఆర్ఎస్ కు కేవలం 18 వేల ఓట్లు ఎలా వచ్చాయి. ఎన్నికల ఫలితాలు వెబ్సైట్ లో చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది. పార్లమెంట్ లో మీకు బిఆర్ఎస్ మద్దతు ఇస్తే శాసన సభలో బిఆర్ఎస్ కు మీరు మద్దతు ఇవ్వడం వల్లే లోపాయికారి ఒప్పందం వల్లే ఓట్లు పెంచుకోవాలిగారు. 2019 నుండి మీరు కేంద్ర మంత్రి గా ఉన్నారు..ఇప్పుడు బిఆర్ఎస్ కు ఉప ఎన్నికల్లో లోపాయికారి ఒప్పందంతో పని చేస్తున్నారు. కేటీఆర్ తానా అంటే..కిషన్ రెడ్డి తందాన అంటారు. గత ఎన్నికల్లో 25 వేల ఓట్లు వచ్చాయి ఇప్పుడు అన్ని ఓట్లు తెచ్చుకోగలరా అని కిషన్ రెడ్డి కి చాలెంజ్ చేస్తున్న? మీకు 6 శాతం ఓట్లు తెచ్చుకుంటే డిపాజిట్ వస్తది. ఇప్పుడు ఉప ఎన్నికల్లో డిపాజిట్ తెచ్చుకోగలరా. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ కి 10 వేల ఓట్ల కంటే ఎక్కువ రావు. కిషన్ రెడ్డి తక్కువ ఓట్లు వస్తె ఏం చేస్తావో చెప్పాలి. బీజేపీ నాయకత్వాన్ని కోరుతున్న మీ నాయకులు బిఆర్ఎస్ తో లోపాయికారి చేసుకొని పని చేస్తున్నారు. పార్టీని నమ్ముకొని కష్టపడుతున్న వారిని సమాధి చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ మద్దతు తీసుకున్న కిషన్ రెడ్డి. కవిత ఎప్పటి నుండో చెప్తున్నారు బిఆర్ఎస్ ను బీజేపీ లో విలీనం చేసే కుట్ర జరిగిందని, కంటోన్మెంట్ ఉప ఎన్నికల మాదిరి కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించండని అన్నారు. బిఆర్ఎస్ మాదిరి కక్ష సాధింపు ధోరణి మాకు లేదు. వాళ్ళు ఇంకా ప్రభుత్వం లోనే ఉన్నాం అనుకోని నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. మీరు బిఆర్ఎస్ తో కుమ్మక్కు అయ్యారని కార్యకర్తలు అడుగుతున్న దానికి బీజేపీ సమాధానం చెప్పాలని అన్నారు.

## వందేమాతరం గీత ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి



సిద్దిపేట భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాలు పాడింది వందేమాతరం గీతం అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. ప్రభుత్వ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం సామూహిక ఆలాపన కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. బ్రిటిష్ వారు భారతదేశంలోని ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విభజించి పాలిస్తున్న సమయంలో 150 సంవత్సరాల క్రితం దేశంలోని కవులందరూ ప్రజలను ఏకం చేసే అనేక ప్రయత్నాలను చేశారు. దానిలో భాగంగా బంకించంద్ర చటర్జీ బెంగాలీలో ఆనందమఠ్ గ్రంథంలో వందేమాతరం గీతాన్ని రచించడం జరిగిందని అన్నారు. మనము భూమిని మాతతో పోలుస్తాము కాబట్టి భారత్ దేశాన్ని కూడా మాతగా భావిస్తూ వందేమాతరం గీతాన్ని దేశ ప్రజలను ఐక్యం చేయడానికి రచించారని అన్నారు. వందేమాతర గీతం ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ఏకం చేసి ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు ఉండి పశ్చిమ వరకు దేశాన్ని సమైక్యం చేయడానికి ఎంత దూరం పడిందని, బెంగాల్ విభజన సమయంలో జరిగిన వందేమాతరం ఉద్యమంతో పాటు స్వాతంత్ర ఉద్యమంలోని క్విట్ ఇండియా, దండి యాత్ర తదితర అన్ని ఉద్యమాలలో ఒక ముఖ్య నినాదం గా వందేమాతరం నిలిచిందని అన్నారు. మతాలు, భాషలు, ప్రాంతాలు వేరైనా మనమందరం భారతీయులం అనే భావాన్ని మనందరిలో కలుగజేస్తూ స్ఫూర్తి నింపిన వందేమాతరం గీత ఔన్నత్యాన్ని, దేశ గౌరవాన్ని కాపాడుతూ దాన్ని రచించిన బంకించంద్ర చటర్జీనీ స్మరిస్తూ భవిష్యత్తు తరాలు వందేమాతరం గీతం గొప్ప తనాన్ని ఎప్పటికీ స్మరించేలా అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దిక్సూచి ఎర్రజెండా : సిపిఎం

ఆత్మకూరు : రష్యా విముక్తి కోసమై సాగిన ఉద్యమం ప్రపంచ గతిని మార్చేసి తొలి కార్మిక రాజ్యం ఏర్పడిన రోజు అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి. సుధాకర్ లు అన్నారు. 1917 అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో నవశకారంభం, ప్రపంచ చరిత్రలో దోపిడీదారుల ఆధీనంలో రాజ్యాన్ని దోపిడి గురవుతున్న ప్రజానీకం కూల్చివేసిన రోజు సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాలయం దగ్గర పార్టీ జెండాను పట్టణ సీనియర్ నాయకులు ఎం. రజాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ విప్లవం మనలాంటి దేశాల్లో స్వాతంత్ర పోరాటాలను రగిలించింది బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టేందుకు తోడ్పడిందని స్వాతంత్రం తరువాత కూడా సొంత కాళ్ళ మీద నిలబడేందుకు సహకరించిందని విశాలా బాగా తాగునీటి వెన్నుదన్నుగా సాగింది. అందుకే అక్టోబర్ విప్లవం భారతీయులకు మార్గ దర్శనం మరోసారి లేను చూపిన బాటలో సాగాల్సిన అవసరం ఉందని అమెరికన్ ఆధిపత్యాన్ని తీపి కొట్టాలని అన్నారు. తామే నిర్మాతలుగా మారిన సాధారణ ప్రజలు కార్మికులు రైతాంగం సైనికులు శక్తి సామర్థ్యాలే అక్టోబర్ విప్లవం అని ఆ పోరాట స్ఫూర్తిని భారత దేశ ప్రజలు కూడా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ సురేంద్ర, నాయకులు ఏ కిరణ్,గణపతి, సిలార్, మల్లయ్య మల్లయ్య, పుల్లయ్య, అబ్దుల్ రజాక్, ముర్తుజా, ఖాదర్బాషా, ప్రసాద్, కలిముల్ల, జబీబుల్లా,మక్బూల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 08 నవంబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:134

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు విడతలవారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తాం



హైదరాబాద్ మెట్రో రైలును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ద్వారా రాష్ట్రానికి సుమారు ?30 వేల కోట్ల విలువైన ఆస్తి సమకూర్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులు విధించడంతో వాటిని అధిగమించేందుకు ఎల్ అండ్ టీ సంస్థ ఇచ్చిన ఆప్షన్ల మేరకు ప్రభుత్వం మెట్రోను పూర్తిగా కొనుగోలు చేసే నిర్ణయం తీసుకుందని వివరించారు.

ప్రస్తుతం ఉన్న మెట్రో ప్రాజెక్ట్‌ను సుమారు ?15 వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని, తద్వారా భవిష్యత్తులో విస్తరణ పనులు సులభమవుతాయని చెప్పారు. కేంద్రం గ్యారంటీతో జైకా లేదా వరల్డ్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల ద్వారా కేవలం 1%–%2% వడ్డీతో దీర్ఘకాల రుణాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇది ప్రజలపై, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారాన్ని తగ్గిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

విద్య అంటే వ్యాపారం కాదని, విద్య అంటే సేవ అని, చదువుల విషయంలో విద్యార్థులకు అన్యాయం జరిగితే ప్రభుత్వం సహించదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడతలవారీగా చెల్లించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పునరుద్ఘటించారు.

విద్యా సంస్థలను మూసివేసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే ఎవరినీ ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి తెలిపారు.

విద్యను వ్యాపారంగా చూడటం తగదని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు హితవు పలికారు. విద్యా సంస్థలకు సంబంధించిన అనుమతులు, ఇతర విషయాల్లో చట్టంలోని నిబంధనల ప్రకారమే ప్రభుత్వం నడుచుకుంటుందని పేర్కొన్నారు.



హైదరాబాద్:
నార్సింగి అడ్రస్ కన్వెన్షన్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మేనకోడలు చరిత–ఆదిత్య వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను, అతిథులను సీఎం ఆప్యాయంగా పలకరించారు.

## ఇక్కడ అవకాశాలు పుష్కలం... పెట్టుబడులు పెట్టండి

### ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ లో 'తెలంగాణ' రోల్ మోడల్ లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్, కో-క్రియేషన్‌కు ప్రాధాన్యం 'అమెరికా యూటా' రాష్ట్ర పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన 'తెలంగాణ'లో అవకాశాలు పుష్కలమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అమెరికా - యూటా(%ఖ్షుష్ట్ర%) పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా ఎండీ, సీవోవో డేవిడ్ కార్లెబాగ్ నేతృత్వంలోని 'యూటా పారిశ్రామికవేత్తల బృందం' శుక్రవారం సచివాలయంలో ఆయనను ప్రత్యేకంగా కలిసింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, లైఫ్ సైన్సెస్, ఏఐ ఆధారిత హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, ఎడ్యుకేషన్, స్కిల్స్ తదితర రంగాల్లో 'యూటా%-%తెలంగాణ' మధ్య ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడికి గల అవకాశాలపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాక, గ్లోబల్ ఎకానమీకి సపోర్ట్ ఇచ్చేలా, లాంగ్-టర్మ్ వాల్యూ క్రియేషన్ కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ లో తీసుకొచ్చిన సంస్కరణలు, పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, ఏయే రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం, పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలు, పారిశ్రామికవేత్తలకిచ్చే ప్రోత్సాహకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం టీ-హబ్, టీ-వర్క్స్, వీ హబ్ లను వరల్డ్ ట్రేడ్ సెంటర్ - యూటా, సిలికాన్ స్లోప్స్ %ఴ% యూటా టెక్ స్టార్టప్‌లతో అనుసంధానించేలా చొరవ చూపాలని ప్రతినిధి బృందాన్ని ఆయన కోరారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో యూనివర్సిటీ ఆఫ్ యూటా, బీవైయూ, న్యూమాంట్ యూనివర్సిటీలతో కలిసి రాష్ట్రంలోని ప్రముఖ విద్యా సంస్థలు ఉమ్మడి అకడమిక్, రీసెర్చ్ ప్రోగ్రామ్ లను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'యూటా' రాష్ట్రంతో పటిష్ఠమైన, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సహకారం పెట్టుబడులకే పరిమితం కాకుండా ఇన్నోవేషన్, స్కిల్స్, టెక్నాలజీ రంగాల్లోఉమ్మడి ఆవిష్కరణలకు దిక్సూచీగా మారాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. తెలంగాణ లాంటి ఫాస్ట్-గ్రోయింగ్, డైనమిక్, ప్రో-యాక్టివ్ రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు 'యూటా' సిద్ధంగా ఉందని డేవిడ్ కార్లెబాగ్ అన్నారు. రాబోయే రోజుల్లో ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడి విషయంలో తెలంగాణతో కలిసి చురుగ్గా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో యూటా హౌజ్ ఆఫ్ రిప్రజంటేటివ్స్ జేసన్ థాంప్సన్, మాట్ మాక్‌ఫెర్సన్, నికోల్ మాక్‌ఫెర్సన్, లైఫ్ టైం ప్రెసిడెంట్ బీజే హాకే, జేకేడీ ప్రెసిడెంట్ మైక్ నెల్సన్, మోనెరె ఏఐ సీఈవో, కో-ఫౌండర్ మౌ నంది, భారత్ వ్యాలీ అడ్వైజర్లు స్టీవ్ వుడ్, సున్‌హాష్ లోడే, ఎక్విప్ సోషల్ ఇంపాక్ట్ టెక్నాలజీస్ ఫౌండర్ లక్ష్మీనారాయణ, ఐఐఆర్ఎఫ్ గురు సౌలే తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ విజయం ఖాయం..

**ఇది బిసి, మైనారిటీ ల ఆత్మ గౌరవానికి ప్రతీక..**

**షేక్ పేటలో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనార్టీలతో సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు వివేక్ వెంకటస్వామి,అజారుద్దీన్,ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు,తదితరులు**

మైనారిటీలు, బిసిలు కాంగ్రెస్ కు పూర్తిగా అండగా ఉండాలి

అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా మైనారిటీలకు కాంగ్రెస్ ఇస్తున్న ప్రాధాన్యతను చూపించాము.

నవీన్ యాదవ్ అన్ని వర్గాలు అండగా నిలవాలి..

జూబ్లీహిల్స్ అభివృద్ధి నవీన్ యాదవ్ తో కాంగ్రెస్ మాత్రమే సాధ్యం అవుతుంది.

నవీన్ యాదవ్ విద్యావంతులు, యువకులు, ఈ




**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )**షేక్ పేట మైనారిటీ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ **కుమార్**గౌడ్.

రాహుల్ గాంధీ సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు.

జనాభా ప్రాతిపదికన కులాల వారీగా అధికారిక వాటా ఇవ్వాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు ..

రాహుల్ గాంధీ ఆలోచనల మేరకే ఒక బిసి బిడ్డ కు జూబ్లీహిల్స్ లో టికెట్ ఇచ్చాము.

42 శాతం బిసి లకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిది..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు మంత్రులు బిసి రిజర్వేషన్లు కల్పించడంలో శాయశక్తులా, శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.

ప్రాంతంలో పుట్టి పెరిగిన వారు. ఈ ప్రాంత సమస్యలు, ఇక్కడి ప్రజల సమస్యలు బాగా తెలిసిన వాడు..

నవీన్ యాదవ్ గెలవడం ఈ ప్రాంత ప్రజలకు అవసరం..

నవీన్ యాదవ్ విజయం ఖాయం..

## ఫేక్ న్యూస్ ప్రచారం పై మంత్రి తుమ్మల ఆగ్రహం



...మాగంటి సునీత ను గెలిపించాలని కమ్మ సంఘాలకు మంత్రి తుమ్మల చెప్పినట్లు తప్పుడు కథనం

....మంత్రి తుమ్మల వ్యక్తిత్వం బదనం చేసేలా తప్పుడు వార్త ప్రచురించి ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు

..... ఫేక్ న్యూస్ ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల కార్యాలయ సిబ్బంది పిర్యాదు

....ప్రజామోదం తో గెలవాలి కానీ ఫేక్ న్యూస్ ను నమ్ముకున్న బీ ఆర్ ఎస్ పార్టీ నీ జూబ్లీ హిల్స్ ఓటర్లు తరిమి కొడతారు..

....బీ. ఆర్ ఎస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట గా ఫేక్ న్యూస్

......మంత్రి తుమ్మల

......తప్పుడు ప్రచారం నమ్మొద్దనీ కమ్మ సంఘాలకు కాంగ్రెస్ శ్రేణులకు ప్రకటనలో తెలిపిన మంత్రి తుమ్మల



క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసిన క్రికెట్ ప్లేయర్ అరుంధతి రెడ్డి

ఇటీవల జరిగిన ఉమెన్ వరల్డ్ కప్ -2025 లో తనదైన పాత్ర పోషించిన అరుంధతి రెడ్డి

ఈ సందర్భంగా క్రికెటర్ అరుంధతి రెడ్డిని సన్మానించిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

కార్యక్రమంలో పాల్గొన్న విసి&ఎండి సోని బాలదేవి,కోచ్ ఆకాష్, తదితరులు పాల్గొన్నారు

# రెండేళ్ల పాదయాత్ర జగన్ కు గేమ్ ఛేంజర్ అవుతుందా

విజయవాడ నవంబర్ 7, పాదయాత్ర.. ఈ పేరు చెబితే ముందుగా గుర్తుకొచ్చేది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపి 2004లో అధికారంలోకి తీసుకొచ్చింది రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర. ఏపీలోనే కాదు జాతీయస్థాయిలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అది మొదలు పాదయాత్రకు ఎనలేని ప్రాధాన్యం పెరిగింది. అదే స్ఫూర్తితో పాదయాత్ర చేసి 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. అటు తర్వాత 2017లో పాదయాత్ర చేసి ఏపీలో ఘనవిజయం సాధించారు జగన్మోహన్ రెడ్డి. 2023లో పాదయాత్ర చేసి ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు నారా లోకేష్. అంటే ఇప్పటివరకు ఒకేసారి పాదయాత్ర చేసిన వారు ఉన్నారు. అయితే ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న జగన్మోహన్ రెడ్డి.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు పాదయాత్ర చేస్తారని తెలుస్తోంది. 2027, 2028 లో పాదయాత్ర ద్వారా ప్రజల్లోనే ఉండి.. 2029లో అధికారంలోకి రావాలని ప్రణాళిక వేసుకున్నారు.అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డిపాదయాత్ర చేస్తే ఏమవుతుంది? అధికారానికి దగ్గర కాగలరా? కూటమిని అధికారం నుంచి దూరం చేయగలరా? అంటే మాత్రం మిశ్రమ స్పందన వస్తుంది. ఎందుకంటే కూటమి అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతుంది. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది ప్రభుత్వం. ఒకవైపు పథకాలు అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధిని చేసి చూపిస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోంది. పోలవరం నిర్మాణం ఆగలేదు. మరోవైపు ఏపీకి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. ప్రపంచ దిగ్గజ సంస్థల సైతం ఏపీకి వస్తున్నాయి. ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో పాదయాత్ర చేయడం అనేది ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాల్సిన విషయం. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి 2019 నుంచి 2024 వరకు ఈ రాష్ట్రాన్ని పాలించారు. ఆయన పాలన బాగా లేదని చెప్పి ప్రజలు ఆయనను అధికారం నుంచి దూరం చేశారు. ఇప్పుడు ప్రజల్లో సంతృప్తి ఉన్న తరుణంలో వారి మధ్యకు వస్తే ఎలాంటి స్పందన వస్తుందో అన్నది తెలుసుకుంటే మంచిది.సంక్షేమ పథకాలు అమలు చేయలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ వచ్చింది. కానీ సంక్షేమ బాట పట్టారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి మాదిరిగానే రైతు భరోసా ఇచ్చారు.. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. ఆటో డ్రైవర్లకు భృతి అందించారు. మత్స్యకారులకు భృతి అందించారు. పోలవరం నిర్వాసితులకు నిధులు మంజూరు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే జగన్మోహన్ రెడ్డితో సమానంగా సంక్షేమ పథకాలను అమలు చేశారు. అదే సమయంలో అభివృద్ధిని చేసి చూపించారు. అందుకే జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు వస్తే గతానికి భిన్నంగా ఉంటుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.2017లో తొలిసారిగా పాదయాత్ర చేశారు జగన్మోహన్ రెడ్డి. అప్పటికి ఆయన ప్రతిపక్ష నేత. 67 సీట్లతో బలంగా ఉన్న నాయకుడు. ఆ పై తండ్రి మరణంతో విపరీతమైన చరిస్మ సొంతం చేసుకున్న వారసుడు. పైగా ఒక్క అవకాశం అన్న నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్లిన సమయం. సరిగ్గా అటువంటి సమయంలోనే పాదయాత్ర చేసి ప్రజలతో మమేకం కాగలిగారు. అయితే ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చారు. కానీ మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన పాలన అందించలేదు. పైగా రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలో నెట్టారన్న ఆరోపణ ఆయనపై ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలు అంటూ ప్రజల్లోకి వస్తే ఆయనకు ప్రజల మద్దతు లభిస్తుందా? అంటే లేదనే చెప్పాలి. అయితే 40 శాతం ఓటు బ్యాంకుతో బలమైన పార్టీగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఘోరమైన పరాజయం ఎదురయింది. ఎంతటి ఓటమిలో సైతం ఆ పార్టీకి జనాదరణ తగ్గలేదు. వారి కోసమైనా ఆయన పాదయాత్ర చేస్తారు. కానీ సామాన్య జనాలు మునుపటి మాదిరిగా మమేకమయ్యే ఛాన్స్ లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. చూడాలి ఆయన ఎలాంటి పాదయాత్ర చేస్తారో? ఎంతవరకు సక్సెస్ అవుతారో?

# వచ్చే ఏడాది ఇండియాకు వెళ్తా

న్యూయార్క్, నవంబర్ 7, (న్యూస్ పల్స్) భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై మరోసారి ప్రశంసల జల్లు కురిపించారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. మోదీ చాలా గొప్ప వ్యక్తి అని, తనకు మంచి స్నేహితుడని చెప్పారు. వచ్చే ఏడాది భారత్ పర్యటకు వెళ్తానన్నారు. భారత్‌తో వాణిజ్య చర్చలు అద్భుతంగా సాగుతున్నాయన్న ట్రంప్.. ఇరు దేశాల చర్చలు త్వరలోనే కొలిక్కి వస్తాయన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ప్రశంసించారు. ఆయనను గొప్ప వ్యక్తి, మంచి స్నేహితుడు అని అభివర్ణించారు. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసే ప్రయత్నాలలో భాగంగా వచ్చే ఏడాది భారతదేశాన్ని సందర్శించవచ్చని కూడా ఆయన సూచించారు. వైట్ హౌస్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాని మోదీతో తన చర్చలు చాలా బాగా జరుగుతున్నాయని ట్రంప్ అన్నారు. భారతదేశం రష్యా నుండి కొనుగోలు చేయడం దాదాపుగా ఆపివేసిందని తెలిపారు.ఇదిలావుంటే, భారీ సుంకాలు విధించాలనే వాషింగ్టన్ నిర్ణయం తర్వాత, ఈ ఏడాది చివర్లో జరగనున్న క్వాడ్ సమ్మిట్ కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇకపై భారతదేశాన్ని సందర్శించే ఉద్దేశం లేదని ఆగస్టులో ది న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ట్రంప్ గతంలో తాను శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతానని ప్రధాని మోదీకి హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పుడు ఆయన తన ప్రణాళికలను మార్చుకున్నారని వెల్లడించింది. కాగా, భారతదేశం రష్యా చమురు కొనుగోళ్లపై అదనంగా 25 శాతం సహా 50 శాతం సుంకాలను విధించాలని వాషింగ్టన్ నిర్ణయం తీసుకున్న తరువాత, భారతదేశం, అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల మధ్య ఈ వ్యాఖ్యలు వచ్చాయి.అమెరికా అంతటా ప్రజాదరణ పొందిన బరువు తగ్గించే ఔషధాల ధరను తగ్గించే లక్ష్యంతో కొత్త ఆవిష్కరణ తీసుకువచ్చింది. ఇందులో భాగంగా ఏర్పాటైన వైట్ హౌస్ ప్రెస్ మీటింగ్ సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రకటన సమయంలో ఒక కంపెనీ ప్రతినిధి స్పృహ కోల్పోవడంతో కార్యక్రమం కొద్దిసేపు ఆగిపోయింది. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ మాట్లాడుతూ, వైట్ హౌస్ మెడికల్ యూనిట్ వెంటనే స్పందించిందని, ఆ వ్యక్తి ఇప్పుడు బాగానే ఉన్నాడని అన్నారు.ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం మధ్య ఆంక్షలు, ఇంధన పరిమితుల ద్వారా రష్యాను ఆర్థికంగా ఒంటరిగా చేయడానికి ట్రంప్ చేస్తున్న విస్తృత ప్రయత్నానికి ఈ వ్యాఖ్యలు అనుగుణంగా ఉన్నాయి. నవంబర్ నెల ప్రారంభంలో, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్రంప్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ఒక ప్రకటన విడుదల చేసింది. దేశ ఇంధన వనరుల నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలు, వినియోగదారుల సంక్షేమంపై ఆధారపడి ఉన్నాయని పునరుద్ఘాటించింది.

# మొరాయించిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. రోడ్డు పాలయిన ప్రయాణికులు

హైదరాబాద్ ప్రయాణికుల ప్రాణాలతో శివ సాయి ట్రావెల్స్ చెలగాటమాడుతోంది. శివ సాయి ట్రావెల్స్ యజమాని పాడైన ట్రావెల్ బస్సును టూర్ కి పంపించాడు. తమిళనాడులో దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ట్రావెల్స్ బస్సులో పొగలు వచ్చాయి. రెండు రోజుల నుంచిబస్సు ఆగిపోతున్న యజమాని పట్టించుకోలేదు. హైదరాబాద్ చెందిన మహేష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో తిరుపతి, తమిళనాడు కు దైవ దర్శనం కోసం వెళ్లారు. బస్సు టైర్ పేలిపోవడం, డిజిల్ ట్యాంక్ పగిలిపోవడం ఇలా రెండు రోజుల నుంచి ఇబ్బందులు పడుతూ ప్రయాణించారు. కుంబకోణం సమీపంలో ఒక్కసారిగా బస్సు మొత్తం పొగలు రావడంతో ఒక్కరి బిక్కిరి అయ్యారు. బస్సు మొరాయించడంతో రోడ్డుపై మహేష్ కుటుంబ సభ్యులు పడి కాపులు కాసారు. చంటి పిల్లలతో తీవ్ర ఇబ్బందులకు గురైయారు. ట్రావెల్స్ యాజమానికి ఫోన్ చేసి విషయం చెప్తే పట్టించుకోవట్లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. డబ్బులు అన్ని ముందే వసూలు చేసుకున్నారని ఆరోపించారు.

# రీసెర్చి కోసం లక్ష కోట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 7, (న్యూస్ పల్స్) భారత దేశంలో అతిపెద్ద లోపం రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్. 75 ఏళ్లు దేశాన్ని పాలించిన పాలకులు దీనిపై పెద్దగా దృష్టి పెట్టలేదు.. పరిశోధనల్లో 90 శాతం విఫలం అవుతాయి. దీంతో పెట్టుబడి వృథా అన్న భావనతో డబ్బులు కర్చు చేయలేదు. కానీ అమెరికా, యూరప్ వంటి దేశాలు పరిశోధలనపై ఎక్కువ దృష్టి పెట్టాయి. దీంతో ఇప్పుడు లక్షల కోట్లు సంపాదిస్తున్నాయి. మన దేశంలో పరిశోధనలకు అవకాశం లేకపోవడంతో భారత ప్రతిభ విదేశాలకు వెళ్తోంది. అమెరికా, చైనా లాంటి దేశాలు ప్రభుత్వ సహకారంతో పరిశోధనలను లాభదాయక వ్యాపారాలుగా మార్చుకున్నాయి. ఫేస్‌బుక్, ట్విట్టర్, టెస్లా వంటి విజయవంతమైన సంస్థలు అన్నీ పరిశోధన ప్రాజెక్టుల నుంచే పుట్టాయి.దేశంలో పరిశోధన వాతావరణాన్ని సమూలంగా మార్చేందుకు ప్రధాని నరేంద్రమోదీ చారిత్రాత్మకంగా లక్ష కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నిధులు ప్రైవేటు, ప్రభుత్వ, విద్యాసంస్థల మధ్య సాంకేతిక భాగస్వామ్యానికి మద్దతు ఇస్తాయి. దీని ద్వారా స్వదేశీ ఇన్నోవేషన్‌కి ఆర్థిక రక్షణ లభిస్తుంది. అత్యాధునిక పరిశోధనలకు అవరోధాలు తగ్గితే దేశీయ ప్రతిభ తిరిగి భారత్‌లోనే అవకాశాలు కల్పించుకుంటుంది. ఈ నిర్ణయం శాస్త్రవేత్తల వలస సమస్యను తగ్గించేందుకు ముందడుగుగా భావించవచ్చు. అందులో భాగంగా విద్యా సంస్థల్లో పరిశోధనా హబ్‌లు, ప్రైవేటు కంపెనీలకు పన్ను రాయితీలు లాంటి చర్యలు ప్రోత్సాహకంగా ఉంటాయి.పరిశోధనల్లో పెట్టుబడులు పెట్టడం తక్షణ ఫలితాలను ఇవ్వదు. పది ప్రాజెక్టుల్లో ఒకటి లేదా రెండు మాత్రమే విజయవంతం అవుతాయి. అయినప్పటికీ దీర్ఘకాల దృష్టితో ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడం ఆర్థిక సార్వభౌమత్వానికి పునాది వేస్తుంది. మోదీ ప్రభుత్వం ఈ దిశలో చూపిన ధైర్యం భవిష్యత్ భారత్ టెక్నాలజీ శక్తిని నిర్ణయించవచ్చు.రాబోయే పదేళ్లలో ఈ లక్ష కోట్ల రూపాయల వ్యూహం స్థిరంగా అమలైతే భారత్ పరిశోధనా రంగంలో ప్రపంచ పటంలో నాయకత్వం సాధించే అవకాశం ఉంది. "ఇన్నోవేషన్ భారత్" అనే కొత్త భావనకు ఇది ఆద్యాయం అవుతుంది.

# గాంధీ ఆసుపత్రిని పరిశీలించిన రాష్ట్ర మానవ హక్కుల సంఘం

సికింద్రాబాద్ రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్ షమీం అక్తర్ నేతృత్వంలోని సభ్యుల బృందం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిని పరిశీలించారు. గాంధీ ఆసుపత్రిలోని అత్యవసర విభాగంతో పాటు పీడియాట్రిక్, ఐసీయూ, ఎన్ ఐసీయు,పలు వార్డులలో తిరుగుతూ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలతో పాటు వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా షమీం అక్తర్ మాట్లాడుతూ గాంధీ ఆసుపత్రిని సందర్శించడం సంతోషంగా ఉందని అన్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అధునాతన పరిజ్ఞానంతో కూడిన వైద్యాన్ని అందజేస్తూ నిపుణులైన వైద్యులతో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ గొప్ప విజయాలను అందుకోవడం పట్ల ప్రశంసలు కురిపించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగుల తో పాటు ప్రతిరోజు వందలాదిమంది రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నందుకు గాంధీ ఆసుపత్రి యంత్రాంగాన్ని అభినందించారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలను అందిస్తూ రోగులకు స్వాంతన చేకూర్చడంలో గాంధీ ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది రోగులు ఆసుపత్రికి వస్తున్న నేపథ్యంలో వారికి వైద్యంతో పాటు ఇతర సదుపాయాలు కల్పించే క్రమంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్న తీరును గమనించాలని అన్నారు.

# సర్ 2.0 పై కొనసాగేనా

న్యూఢిల్లీ, నవంబర్ 7, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ, ఓటర్ల జాబితాలను డిజిటల్ యుగానికి అనుగుణంగా మార్చే ప్రయత్నం. బిహార్‌లో చేపట్టిన ప్రక్రియ విజయవంతమైంది. లక్షల మంది ఫేక్ ఓటర్లు తొలగిపోయారు. దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఈసీఐ భావిస్తోంది. అయితే, ఇది రాజకీయ వివాదాలకు కారణమవుతోంది. దేశవ్యాప్తంగా ఫేక్ ఓటర్లను గుర్తించి తొలగించాలనే ఈ కార్యక్రమం, డెమోక్రటిక్ ప్రాసెస్‌ను బలోపేతం చేస్తుందని ఈసీఐ చెబుతుంటే, వ్యతిరేకవాదులు ఇది ఓటర్ల హక్కులను దెబ్బతీస్తుందని ఆరోపిస్తున్నారు.ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాలను విస్తృతంగా సమీక్షించి, అక్రమ ఎంట్రీలను తొలగించే ప్రక్రియ. దీని ద్వారా జన్మస్థలం, ఆధార్ వంటి డాక్యుమెంట్లను ధ్రువీకరించి, డూప్లికేట్లు, అన్‌వెరిఫైడ్ రికార్డులను ఇన్‌స్పెక్ట్ చేస్తారు. 2025లో రెండో దశలో 9 రాష్ట్రాలు (ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్) మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలు (అండమాన్ ? నికోబార్, లక్షద్వీప్, పుదుచ్చేరి)లో మొదలైంది. మొత్తం 321 జిల్లాల్లో 1,850 అసెంబ్లీ సెగ్మెంట్లను కవర్ చేస్తూ, 10 లక్షల మంది అధికారులు పాల్గొంటారు. డిసెంబర్ 4 నాటికి పూర్తి అవుతుందని ఈసీఐ ప్రకటించింది. ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను పెంచడానికి డిజిటల్ టూల్స్‌ను ఉపయోగిస్తుంది, కానీ దీని అమలులో రాజకీయ పక్షాల నుంచి వ్యతిరేకత వస్తోంది.బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైంది. ఎస్ఐఆర్ తర్వాత 65 లక్షల మంది ఫేక్ ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. ఇందులో డూప్లికేట్లు, మర్గదార్శకాలు అక్రమ ఎంట్రీలు ఉన్నాయని చెబుతున్నారు. అయితే, ఈ ప్రక్రియ సుప్రీం కోర్టులో సవాల్ చేయబడింది. ఎందుకంటే 30 లక్షల మంది చట్టబద్ధ ఓటర్లు తొలగించబడ్డారని కాంగ్రెస్ వంటి పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇటీవలి విశ్లేషణలు, 14 లక్షల డూప్లికేట్లు, 1.32 కోట్లు కుటుంబాల మధ్య మిక్సప్‌లను తెలియజేస్తున్నాయి, ఇది ప్రక్రియలో లోపాలను సూచిస్తోంది. బిహార్ అనుభవం, ఎస్ఐఆర్ సామర్థ్యాన్ని చూపిస్తూనే, అమలు లోపాలు, రాజకీయ దుష్ప్రయోగాల అవకాశాలను కూడా హైలైట్ చేస్తోంది.ఓటర్ డేటా అసమతుల్యతలు పశ్చిమ బెంగాల్‌లో ఎక్కువ. అయినా అక్కడి అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ సర్‌ను వ్యతిరేకిస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో. ఆమె కోల్‌కతాలో పెద్ద ర్యాలీ నిర్వహించి, 'ఒక్క చట్టబద్ధ ఓటర్ తొలగిస్తే బీజేపీ పతనం తప్పదని హెచ్చరించారు. ఈసీఐ అధికారులు రాష్ట్ర సిబ్బందిని బెదిరిస్తున్నారని, ఇది ఎన్ఆర్సీ లాంటి వ్యవస్థగా మారవచ్చని ఆమె ఆరోపణలు చేశారు.డేటా విశ్లేషణల ప్రకారం, 2023 నుంచి జనాభా 13.8% పెరిగినప్పటికీ, ఓటర్ల సంఖ్య 61.6% పెరిగింది, ఇది 1.04 కోట్ల అదనపు ఓటర్ల అవకాశాన్ని సూచిస్తోంది. ఈసీఐ అసాధారణ పెరుగుదలను గుర్తించి, డేటా మ్యాపింగ్ పూర్తి చేసింది, కానీ టీఎంసీ పార్టీ ఇది రాజకీయ ఆయుధంగా మారవచ్చని భయపడుతోంది. ఈ వివాదం, ఓటర్ లిస్ట్ ఇన్‌ఫ్లేషన్‌ను ఎలా నియంత్రించాలో దేశానికి సవాలుగా మారింది. కేరళలోనూ తేడాలు ఉన్నాయి. రాష్ట్ర జనాభా 3.60 కోట్లు ఉండగా, ఆధార్ కార్డులు 4.09 కోట్లు ఉన్నాయి, అంటే 49 లక్షల అదనపు కార్డులు. ఇవి రేషన్ కార్డులతో లింక్ అయి, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో దుర్వినియోగానికి దారితీస్తున్నాయని విమర్శకులు చెబుతున్నారు. రాష్ట్రంలో 32 లక్షల బోగస్ రేషన్ కార్డులు ఉన్నాయని పాత అంచనాలు ఉన్నాయి, ఆధార్ లింకింగ్ ద్వారా చాలా తొలగించబడ్డాయి. వనరుల రక్షణ, సవాళ్లు సర్‌తోపాటు ఆధార్ ఆధారిత వెరిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా 5.8 కోట్ల ఫేక్ రేషన్ కార్డులు తొలగించబడ్డాయి, ఇది పీడీఎస్ వ్యవస్థను శుద్ధి చేసి, బ్లాక్ మార్కెట్ లీకేజీలను తగ్గించింది.సమతుల్య అమలు కోసం సూచనలు సర్ ప్రక్రియ భారత డెమోక్రసీకి అవసరమైన సంస్కరణ. ఎందుకంటే ఇది ఫేక్ ఎంట్రీలను తొలగించి, నిజమైన ఓటర్ల హక్కులను రక్షిస్తుంది. అయితే, బిహార్, బెంగాల్ వంటి ఉదాహరణలు చూపిస్తున్నట్టు, రాజకీయ జోక్యాలు, టెక్నికల్ లోపాలు దీన్ని సున్నితంగా మారుస్తున్నాయి. ఈసీఐకు స్వతంత్ర విమర్శకుల సలహాలు, డేటా ట్రాన్స్‌పరెన్సీ, రాష్ట్రాలతో సమన్వయం అవసరం

# రహమత్ నగర్ లో ఎంపి ఈటల ప్రచారం



హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ డివిజన్లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాదయాత్ర నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రహమత్ నగర్ లో వారం రోజులుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాను.

ఏ ఇంటికి వెళ్ళినా కూడా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలో ఆర్భాటం చేస్తున్నాయి. కానీ మేము మాత్రం బిజెపికి ఓటు వేస్తామని చెప్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన మాకు ఒరగబెట్టింది ఏమీ లేదు. కాంగ్రెస్ రెండేళ్లు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటున్నారు. ప్రజలు రెండు పార్టీల మీద చాలా కోపంగా ఉన్నారు. హంగులు ఆర్భాటాలు లేకున్నా బీజేపీకి ఓటు వేయాలని ప్రజలు భావిస్తున్నారు. గెలుపు బీజేపీదే నని అన్నారు..

# రేవంత్ ను ప్రశ్నిస్తూ పోస్టర్లు




సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో రహదారులు అధ్వానంగా మారాయి. కంటోన్మెంట్ నియోజకవర్గానికి రేవంత్ రెడ్డి ఇచ్చానని చెప్తున్న రూ. 4,000 కోట్ల అభివృద్ధి ఇదేనా అంటూ గుంతలపై పోస్టర్లు వెలసాయి.

## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన డీసీఎం

రంగారెడ్డి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు , డీసీఎం వాహనం ఢీకొన్నాయి. షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సును డీసీఎం వెనుక వైపు నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఘటనలో బస్సులోని ప్రయాణికులు స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

# గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకున్న భారత ఉమెన్ క్రికెటర్ శ్రీ చరణీ






గన్నవరం భారత ఉమెన్ క్రికెటర్ శ్రీ చరణీ డిల్లీ నుంచి ఎయిర్ ఇండియా విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. గన్నవరం ఎయిర్పోర్ట్ లో శ్రీ చరణీ కి పలువురు మంత్రులు, ఎం పి లు ఘన స్వాగతం పలికారు. పలు స్కూళ్లు,కాలేజీలు,అకాడమీల నుండి విద్యార్థులు ఎయిర్ పోర్టుకు తరలి వచ్చారు. శ్రీ చరణీ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి రోడ్డు మార్గాన అమరావతి కి వెళ్లారు.

# ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం

**త్వరలో అందుబాటులోకి 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం'**

**పైలెట్ ప్రాజెక్టుగా అడవి తల్లి బాటకు అనుసంధానం?**

**సాస్కి నిధులతో పల్లె పండగ 2.0**

**క్షేత్ర స్థాయి పర్యటనలతో జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పనుల పరిశీలన**

**స్వచ్ఛ జలం.. గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యం**

**పవన్ కళ్యాణ్**





పల్లె ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు.

జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కి నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్ర పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అడవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాస్కి నిధులకు అనుమతుల స్టేటస్ గురించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రశ్నించారు.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు సూత్రప్రాయంగా ఆమోదించారని, ఆర్థిక శాఖ నుంచి సమ్మతి రావాల్సి ఉందన్నారు. ఈ అంశంపై తక్షణం ఆర్థిక శాఖతో చర్చించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటలోకి రావాలి. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ సాంకేతికత ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో ఆ విధమైన వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో అందుకు సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో అర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంచుకుని ఈ సిస్టంకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో పనుల పరోగతిని పరిశీలించే అవకాశం కలుగుతుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే మా ఉద్దేశం.×

**అడవి తల్లిబాట పట్ల అలసత్వం వద్దు**

గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనబడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించాం. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయండి. ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోండి. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలి. పల్లె పండగ 2.0ని పట్టాలెక్కిద్దాంపల్లె పండగ 2.0 కోసం సాస్కి నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలి. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలి. రూ.2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలి?

త్వరలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టిపల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మినష్ పనులు ముందుకు తీసుకువెళు తున్నాం. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలి. నీటి నాణ్యత పక్కగా ఉండాలి. అదే అందరి ప్రథమ బాధ్యత కావాలి. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించాలని నిర్ణయించాం. 17వ తేదీ తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనుల్లో పురోగతి, ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తాను. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించాం.?

మార్చినాటికి కోటి మందికి స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలుగ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు వెళ్లాలి. స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5,847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తాం. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు నిర్దేశించాం. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలి. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలి. క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫోటోతో కూడిన పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. మన ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తాం. రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తాం. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుంద"న్నారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, సర్వే విభాగం కార్యదర్శి కూర్మనాథ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన చీఫ్ ఇంజినీర్బాలూ నాయక్, గాయత్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### వందేమాతరం నిత్య చైతన్య గేయం

అమరావతిస్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని దేశమంతా వ్యాప్తి చేసిన వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. వందేమాతరం.. మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నిత్య చైతన్య గేయం. వందేమాతరం.. నినదిస్తాం నిరంతరమని రాష్ట్ర విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్లో భారతదేశం మ్యాపు, వందేమాతరంఏ150 రూపంలో 500 మంది విద్యార్థుల ప్రదర్శన ఇది.. అందరికీ అభినందనలని అన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి, మిథాలీ రాజ్



అమరావతి ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. ఎం చంద్రబాబును కలిసారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన శ్రీచరణి, మిథాలి రాజ్కు మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అభినందించారు. శ్రీచరణి, మిథాలి రాజ్లతో సమావేశమైయారు. వరల్డ్ కప్





గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్తో శ్రీచరణి పంచుకున్నారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం చంద్రబాబు అన్నారు.

అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఘన స్వాగతం పలికారు.

# సామూహిక వందేమాతరం గీతాలాపన





పెద్దపల్లి సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్ర వారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డీ.వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయా లు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాత రం గేయాన్ని ఆలపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గేయం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు.

**రామగుండము పోలీస్ కమిషనరేట్ లో వందేమాతరం గీతాలాపన.**

**భరత జాతి బానిసత్వ విముక్తి , జనజాగృతి గీతం ? వందేమాతరం..! :**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

గోదావరిఖని: భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకింఛంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు వందేమాతర గీతాలాపన కార్యక్రమం రామగుండము పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు .ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ..భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు.. దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎసఐ లు, ఆర్ ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలకు దూరంగా తమిళ సినిమాలకు దగ్గరగా...

విజయవాడ, నవంబర్ 7,ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ ముద్ర సంపాదించుకున్నారు మాజీ మంత్రి ఆర్కే రోజా. కానీ ఇటీవల ఏపీ రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు. తాడేపల్లి వైపు కూడా రావడం మానేశారు. సొంత నియోజకవర్గ నగరిలో అప్పుడప్పుడు హడావిడి చేస్తున్నారు. రికార్డింగ్ వీడియోలను మీడియాకు విడుదల చేసి ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు. అది కూడా ఏదో ఒక ప్రత్యేక సందర్భంలోనే. అయితే రాజకీయాలను క్రమేపి విడిచి పెట్టాలన్న ఆలోచనలో రోజా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తెలుగు నాట ఉండకుండా.. తమిళనాడులో సెటిలై పోవాలన్న ఆలోచనలో ఆమె ఉన్నట్లు సమాచారం. తమిళ సినీ పరిశ్రమలో ఇప్పుడు గట్టి అవకాశాల కోసం రోజా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.మాజీ మంత్రి రోజా ఇటీవల మీడియాలో కూడా కనిపించడం లేదు. అయితే వైసిపి నాయకత్వం ఆమెను వద్దనుకుందా? లేకుంటే ఆమె బయటకు వెళ్లిపోయిందా అన్నది తెలియడం లేదు. ఎందుకంటే అప్పుడప్పుడు కూటమి ప్రభుత్వంపై రోజా విమర్శలు చేస్తూనే ఉన్నారు. అయితే రోజా లాంటి నేతలు ఉంటే తాము పార్టీలో ఉండలేమని కొంతమంది వైసీపీ సీనియర్లు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అందుకే వెనువెంటనే శ్యామలాన్ని తీసుకొచ్చి అధికార ప్రతినిధిని చేసినట్లు ప్రచారం సాగుతోంది. కేవలం రోజాకు మాత్రం అవసరమైన సమయంలో కంటెంట్ పంపించి మాట్లాడిస్తున్నట్లు సమాచారం. అయితే పొమ్మనలేక ఆమెను పొగ పెట్టినట్లు వైసిపి వర్గాల్లో ప్రచారం సాగుతోంది. రోజా సైతం ఈ సమీక్షలకు హాజరు కావడం లేదు. తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో కూడా పెద్దగా కనిపించడం లేదుతెలుగు చిత్ర పరిశ్రమతో పాటు బుల్లితెరపై ఒక వెలుగు వెలిగారు రోజా. కానీ రాజకీయాల్లో దూకుడు తనం ప్రదర్శించి హుందాతనాన్ని పోగొట్టుకున్నారు. దాని పర్యవసానాలు ఇప్పుడు అనుభవిస్తున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో సరైన అవకాశాలు దక్కడం లేదు.

అందుకే తమిళ చిత్ర పరిశ్రమపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తాజాగా లెనిన్ పాండియన్ అనే సినిమాలో రోజా నటిస్తున్నట్లు సమాచారం. అందులో వృద్ధురాలిగా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్ర దక్కినట్లు తెలుస్తోంది. ఆ పాత్ర సక్సెస్ అయితే ఆమెకు మరిన్ని అవకాశాలు వచ్చే పరిస్థితి ఉంది. హీరోయిన్గా తమిళనాడులో ఒక ఊపు ఊపారు రోజా. కానీ తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు రాజకీయాల్లో ప్రవేశించి రాణించారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో ఉంటే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని ఆమె గుర్తించినట్లు సమాచారం. ఆమె వల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్న వారు కూడా ఉన్నారు.

అందుకే సొంత పార్టీలో ప్రత్యర్థులను ఎదుర్కోలేక.. కూటమి దూకుడు తట్టుకోలేక ఏపీ రాజకీయాలను విడిచి పెడుతున్నట్లు తెలుస్తోంది.కూటమి ప్రభుత్వం రోజా విషయంలో దూకుడుగా ఉన్నట్లు ప్రచారం సాగింది. వైసిపి హయాంలో ఆమె క్రీడల శాఖ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీగా అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం ఆరోపణ.

ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విజిలెన్స్ విచారణ సాగింది. ఆ విచారణ నివేదిక ప్రభుత్వానికి వచ్చింది. రోజా అరెస్టు ఖాయమని ప్రచారం సాగింది. అది మొదలు రోజా ఏపీలో కనిపించకుండా మానేశారు. ఆపై తమిళ చిత్ర పరిశ్రమలో అవకాశాలు దక్కుతుండడంతో.. ఇక రాజకీయాలకు రోజా దూరమవుతారని ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

# లూలూ గ్రూప్ పై ప్రేమ ఎందుకో...

విజయవాడ, నవంబర్ 7, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లూలూ గ్రూప్‌కు విశాఖపట్నం, విజయవాడలో ప్రధాన భూములు లీజ్‌పై అలాట్ చేయడం వెనుక భారీ సబ్సిడీలు, రివర్షన్ క్లాజ్‌లు లేకుండా లీజ్‌లు ఇవ్వడం వంటి నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఇటీవలే అహ్మదాబాద్‌లో 519 కోట్ల రూపాయలకు 16 ఎకరాలు కొన్న లూలూ ఇంటర్నేషనల్ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఏపీలో మాత్రం ప్రభుత్వ భూములను 'సబ్సిడీ' రూపంలో తక్కువ రేట్‌లో తీసుకుంటూ, విలువైన ఆస్తులను కార్పొరేట్ లాభాలకు మార్చుకుంటోంది. అహ్మదాబాద్‌లోని చండ్ఖేడా ప్రాంతంలో లూలూ గ్రూప్ 16.35 ఎకరాల ప్రధాన భూమిని 519.41 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది.

ఈ డీల్ అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో జరిగింది, ఇక్కడ లూలూ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెట్ రేట్‌లో పూర్తి చెల్లింపు చేసి, రికార్డు స్థాయి 31.16 కోట్ల రూపాయల స్టాంప్ డ్యూటీ చెల్లించింది. ఈ భూమిపై మెగా మాల్ నిర్మాణం ప్రణాళికలో ఉంది, ఇది గుజరాత్‌లోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఊపునిస్తోంది. ఈ డీల్ ఏపీలో జరుగుతున్న అలాట్‌మెంట్‌లతో పోల్చితే పూర్తి భిన్నంగా ఉంది. అహ్మదాబాద్‌లో ప్రభుత్వ సబ్సిడీలు లేకుండా, పూర్తి మార్కెట్ విలువతో కొనుగోలు చేసిన లూలూ, ఏపీలో మాత్రం ప్రభుత్వ భూములను తక్కువ రేట్‌లో లీజ్‌పై తీసుకుని, "సబ్సిడీ"లా మార్చుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 జులైలో జారీ చేసిన ఊా 137 ,,,, ఊా 45 ప్రకారం, విశాఖపట్నంలో 13.74 ఎకరాలు, విజయవాడలో 4.15 ఎకరాలు ఆర్టీసీ భూములను లూలూ గ్రూప్‌కు లీజ్‌పై అలాట్ చేసింది. విశాఖలో భూములు హార్బర్ పార్క్ సమీపంలో, బీచ్ వద్ద ఉన్న ప్రధాన ప్రదేశాల్లో ఉన్నాయి. విలువ సుమారు 2,000 కోట్ల రూపాయలు ఉంటుంది. ఆంధ్రా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2024-29 ప్రకారం, 65 సంవత్సరాల లీజ్ (మరో 33 సంవత్సరాలు పొడిగించుకోవచ్చు) ఇచ్చారు, కానీ రివర్షన్ క్లాజ్ (ప్రాజెక్ట్ ఫెయిల్ అయితే భూమి తిరిగి ప్రభుత్వానికి) లేకపోవడం, తక్కువ రేట్ లో ఇవ్వడం వంటి అంశాలు వివాదానికి కారణమయ్యాయి. విజయవాడలో మాల్ ప్రాజెక్టుకు 1,222 కోట్ల పెట్టుబడి ప్రకటించినప్పటికీ, భూమి అలాట్‌మెంట్‌లో పారదర్శకత లేకపోవడం వల్ల ప్రజలు, రైతు సంఘాలు నిరసనలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు 10,000 ఉద్యోగాలు సృష్టిస్తాయని ప్రభుత్వం చెప్పినా ఆ ఉద్యోగాలు ఎవరికిస్తారన్నదానిపైనా విమర్శలు ఉన్నాయి. వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు ఈ ల్యాండ్ అలాట్‌మెంట్ ను వ్యతిరేకిస్తున్నాయి. విజయవాడ భూమిని ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్లు ఊా 137ను వ్యతిరేకిస్తూ, భూములు మాల్‌లకు మార్చడం వల్ల పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ బలహీనపడుతుందని హెచ్చరించాయి. సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్లు విజగ్‌లో 14 ఎకరాల ప్రైమ్ ల్యాండ్‌ను ఉచితంగా ఇవ్వడాన్ని "ప్రభుత్వ అనైతికత"గా అభివర్ణించాయి. "లూలూ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బూస్ట్ ఇస్తాయి" అని ప్రభుత్వం వాదిస్తోంది. అహ్మదాబాద్‌లో మార్కెట్ రేట్‌లో పెట్టుబడి చేసిన లూలూ, ఏపీలో సబ్సిడీలతో భూములు తీసుకోవడం వల్ల "డబుల్ స్టాండర్డ్" ఆరోపణలు ఎదుర్కొంటోంది. వైసీపీ, సీపీఎలులు రద్దు డిమాండ్ చేస్తుంటే,టీడీపీ ప్రభుత్వం "ఉద్యోగాలు, పెట్టుబడి"ని హైలైట్ చేస్తోంది. పరిశ్రమలకు అంటే సరే..కానీ మాల్స్ కు కూడా భూమిని ఎందుకు సబ్సిడీకి ఇవ్వాలన్న ప్రశ్నలు వస్తున్నాయి.

ఇప్పుడు బడా కంపెనీలు విశాఖకు వస్తున్నందున.. ఆ భూమిని వేలం వేస్తే.. కంపెనీలు కొనుగోలు చేసి పెద్ద మాల్స్ నిర్మిస్తాయని అంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటికి సమాధానం చెప్పకపోతే.. లూలుతో కుమ్మక్కయ్యారని ప్రజలు అనుకునే అవకాశం ఉంది.

# 25 లక్షలకుపైగా ఇళ్లకు కుళాయి కనెక్షన్లు

శ్రీకాకుళం, నవంబర్ 7, ఏపీలో తాగునీటి కష్టాలు తీరనున్నాయి. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు కేంద్రం చేపట్టిన జల్ జీవన్ మిషన్‌లో ఆగిపోయిన పనులను పూర్తి చేసేందుకు.. కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా జాతీయ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు నుంచి రూ. 10వేల కోట్ల రుణం తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ విషయంపై బ్యాంకు అధికారులతో ఏపీ ప్రభుత్వం ప్రతినిధులు చర్చలు జరిపారు. దీంతో రుణం ఇచ్చేందుకు బ్యాంకు అంగీకరించింది. లోన్ మొత్తాన్ని మూడు విడతల్లో విడుదల చేస్తామని బ్యాంకు ప్రాథమికంగా తెలిపింది. అయితే ఈ రుణానికి సంబంధించిన ప్రతిపాదనలు బ్యాంకు టెక్నికల్ ఫీజిబిలిటీ కమిటీ పరిశీలనలో ఉన్నాయి. ఆ కమిటీ ఆమోదిస్తే.. ఈ నెల చివర్లో లోన్ మంజూరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.తాగునీటి కుళాయి కనెక్షన్ ప్రాజెక్టు డీపీఆర్‌కు ఆమోదం లభించిన తర్వాతే ఈ నిధులు మంజూరు కానున్నాయి. ప్రజలకు మంచినీరు సరఫరా చేసేందుకు గత ప్రభుత్వంలో బోరు బావుల నుంచి నీరు సేకరించేవారు. అయితే వేసవిలో భూగర్భజలాలు అడుగంటినప్పుడు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కూటమి ప్రభుత్వం గుర్తించింది. అందుకే ప్రణాళికలు మార్చి.. నదులు, జలాశయాల నుంచి నీరు సేకరించేలా.. వాటిని కుళాయిల ద్వారా ప్రజలకు రక్షిత మంచినీరు ఏడాది పొడవునా అందించేలా రూ.84,500 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారుచేయించింది. ఈ డీపీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభిస్తేనే ఔజీఃఈఎఆ రుణం మంజూరు చేస్తుంది.జల్జీవన్ మిషన్‌లో భాగంగా... కేంద్ర ప్రభుత్వం మొదట ఆమోదించిన రూ.27వేల కోట్ల ప్రాజెక్టును పూర్తి చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. రాష్ట్రం వాటా నిధులు సరిగా కేటాయించలేదని.. 2019-24 మధ్య రూ. 4 వేల కోట్లకు మించి వినియోగించుకోలేదని ఆరోపించింది. పనులు కూడా అరకొరగా చేపట్టిన కారణంగా.. తాగునీటి సరఫరా చేయలేకపోయిందని చెబుతోంది. ఈ నేపథ్యంలో పెండింగ్ పనులను తాము పూర్తి చేయడంపై దృష్టి సారించామని వెల్లడించింది. అందులో భాగంగా పెండింగ్‌లో ఉన్న రూ. 23 వేల కోట్ల విలువైన పనులు పూర్తిచేసి ఇంటింటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వాలన్న కేంద్రప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపింది.మొత్తం రూ. 23 వేల కోట్లలో... రుణం ద్వారా రూ. 10 వేల కోట్లు ఏపీ ప్రభుత్వం తమ వాటా కింద సమకూర్చుతోంది. మిగతా రూ. 13 వేల కోట్లు కేంద్రం ఇవ్వనుంది. పెండింగ్ పనులను వచ్చే రెండు, మూడేళ్లలో పూర్తిచేసి.. 25 లక్షలకుపైగా ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీకాకుళం, అనకాపల్లి, పల్నాడు, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, విజయనగరం, కర్నూలు, అనంతపురం వంటి వెనుకబడిన జిల్లాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వినూత్న రీతిలో బర్త్ డే గిఫ్ట్

హైదరాబాద్ 57 ఏండ్ల సీఎం రేవంత్ కి 57 కిలోల సన్నబియ్యంతో చిత్ర పటంతో తెలంగాణ ఫిషరీష్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ సీఎం రేవంత్ కి సృజనాత్మకంగా శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ పేదల కోసం తెచ్చిన సన్నబియ్యం పథకాన్ని గుర్తుచేసేలా సీఎంకి పుట్టినరోజు కానుక రూపొందించారు. పేదోడికి కడుపు నిండా సన్నబియ్యంతో అన్నం పెడుతున్న రేవంత్ రెడ్డికి సన్నబియ్యంతో చిత్రపటాన్ని చేయించి కృతజ్ఞత చాటించారు. పేదలకి ఉచిత సన్నబియ్యాన్ని ఇచ్చిన రేవంత్ వందేళ్ళు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు మెట్టుసాయికుమార్.

# అంతర్జాతీయ ఈవెంట్లతో మెరిసిపోనున్న విశాఖ

విశాఖపట్టణం, నవంబర్ 7,ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ ఇప్పుడు అంతర్జాతీయ ఈవెంట్లకు వేదికగా మారుతోంది. విశాఖ నగరం పలు కీలక అంశాలకు వేదికగా నిలుస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో జరగనున్న పలు వేడుకలకు ఆతిథ్యం ఇవ్వబోతోంది. దేశ విదేశాల నుంచి అంతర్జాతీయ ప్రముఖులు విశాఖ వస్తున్నారు. అందుకే నిఘా పెంచారు. పటిష్టమైన భద్రత వ్యవస్థను నెలకొల్పుతున్నారు. అదే సమయంలో వచ్చే అతిథులు మంత్ర ముగ్ధులయ్యేలా నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సిటీ బ్యూటీఫికేషన్ తో పాటుగా సరికొత్తగా నగరంలోని ప్రముఖ కూడళ్లను తీర్చిదిద్దుతున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ విభాగాలన్నీ పూర్తి స్థాయిలో పనులు చేయిస్తున్నాయి. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా కవన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో పెట్టుబడుదారుల సదస్సు జరగబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సమ్మిట్ ను నిర్వహిస్తోంది. ఆంధ్రాయూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్ లో జరగనున్న ఈ సదస్సు దేశంలోని ప్రముఖ వ్యాపార వేత్తలతో పాటుగా అంతర్జాతీయ స్థాయి వ్యాపార దిగ్గజాలు, వాణిజ్య సంస్థలకు చెందిన ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యే అవకాశం ఉంది. దాదాపుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా సమ్మిట్ నిర్వహిస్తుండటంతో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు, నగర సుందరీకరణ పనలు చేపడుతున్నారు. నారా లోకేష్ స్వయంగా ఏర్పాట్లను చూసుకుంటున్నారు.భారత నావికాదళానికి అత్యంత కీలకమైన విశాఖ కేంద్రంగా ఉన్న తూర్పు నావికాదళం దేశ రక్షణకు సంబంధించిన ప్రతిష్టాత్మక వేడుకలను విశాఖలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2026 ఫిబ్రవరి 15 నుంచి 25 వరకు ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ ఆర్) జరగనుంది. పలు ప్రపంచ దేశాలకు చెందిన నావికాదళాలు ఈ వేడుకలకు హాజరై తమ నౌకాదళ అస్త్రాలు, ఆయుధ సంపత్తి శక్తి సామర్థ్యాలను ప్రదర్శించబోతున్నాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా హాజరుకానున్నారు. అలాగే మన నౌకాదళానికి చెందిన ఐఎన్ ఎస్ విక్రాంత్ జలాంతర్గామి నుంచి ఆయుధ సంపత్తిని రాష్ట్రపతి పరిశీలిస్తారు.మిలాన్ పేరిట నౌకాదళానికి చెందిన మరో కీలక వేడుకకు కూడా విశాఖ ఆతిధ్యం ఇవ్వబోతోంది. పలు దేశాలకు చెందిన నౌకాదళాలు, కోస్టు గార్డులు మిలాన్ వేడుకలకు హాజరుకానున్నాయి. సాగర తీరంలో తమ విన్యాసాలను ఈ మిలాన్ లో భాగంగా ప్రదర్శించబోతున్నాయి. సిటీ పరేడ్ అత్యంత ఆకర్షణగా నిలబోతోంది. అలాగే భారత నావికాదళం ఆధ్వర్యంలో పలు దేశాలకు నేవీ అధిపతులు సదస్సు కూడా జరగనుంది.

పలు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరుచుకోవడం, పరస్పరం సమాచారం అందిపుచ్చుకోవడం, పకడ్బందీ భద్రతపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఇలా అంతర్జాతీయంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన సదస్సులకు విశాఖ వేదిక కావడంతో అంతర్జాతీయంగా పేరు మార్మోగనుంది.

# రాయలసీమలో రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు

తిరుపతి, నవంబర్ 7, ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ సిద్ధమైంది. పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టనుంది. త్వరలో విశాఖపట్నంలో జరగనున్న సీసీఐ భాగస్వామ్య సమావేశంలో ఈ మేరకు ప్రభుత్వం, కంపెనీ మధ్య అవగాహన ఒప్పంద కుదిరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 77 వేల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా.ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి రానుంది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్, డేటా సెంటర్లు, పోర్టుల రంగాల్లో.. రూ.22,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా 7000 మందికి, పరోక్షంగా 70 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని అంచనా. కాగా, విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న సీసీఐ భాగస్వామ్య సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాల్లో.. 1,750 మెగావాట్ల సోలార్/ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ , సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టెండర్లలో భాగంగా ఎస్ఏఈఎల్ ఈ ప్రాజెక్టులు చేపడుతోంది. పరిశ్రమలు, డేటా సెంటర్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం లక్ష్యంగా వీటిని నిర్మిస్తున్నారు. అంతేకాకుండా 200 మెగావాట్ల బయోమాస్ ప్రాజెక్టును చేపడుతున్నారు. అందులో భాగంగా 25 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పలు బయోమాస్ ప్లాంట్లను నిర్మిస్తారు. వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.అంతేకాకుండా, రూ. 3000 కోట్లతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవకాశాలు వినియోగించుకోవచ్చు. మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను, ఎగుమతులను బలోపేతం చేసేందుకు రూ.4000 కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు. కాగా, తమ కంపెనీ ఇప్పటికే ఏపీలో రూ. 3,200 కోట్లు పెట్టుబడులు చేసినట్లు ఎస్ఏఈఎల్ తెలిపింది. 9 నెలల్లో 600 మెగావాట్ల సామర్థ్యాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపింది.కాగా, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ ఏర్పాటు, గ్రీన్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ అభివృద్ధి చేసేందుకు రూ.20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఇటీవల హిందూజా గ్రూప్ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే.తర్వాత శుద్ధ ఇంధనం (క్లీన్ ఎనర్జీ) రంగంలో ఏపీకి భారీ పెట్టుబడులు వచ్చాయి. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఖీఇఅ) రూ.7,500 కోట్ల నిధులు మంజూరు చేసింది. మొత్తం రూ.9,910 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. అందులో భాగంగా 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తితో.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాగా, ఇప్పటివరకు ఒక ప్రైవేట్ ప్రాజెక్టుకు ఆర్ఈసీ.. ఇంత భారీ మొత్తంలో నిధులు ఇవ్వడం ఇదే మొదటిసారి అని అధికార వర్గాలు వెల్లడించాయి.


# గ్రామ సచివాలయాలు కాదు ఇక విజన్ యూనిట్స్

విజయవాడ, నవంబర్ 7, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు గ్రామ సచివాలయాల పేరును 'విజన్ యూనిట్స్'గా మారుస్తున్నట్లుగా ప్రకటించారు. ఇక నుంచి ఈ యూనిట్లు ప్రజలకు సేవలు సమర్థవంతంగా అందించే కేంద్రాలుగా రూపొందుతాయని ప్రకటించారు. రాష్ట్రంలోని 13,326 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. ఈ మార్పు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా వచ్చిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047'కు అనుగుణంగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. అమరావతిలో డేటా డ్రివెన్ గవర్నెన్స్ పై జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. గ్రామ సచివాలయాలను మరింత ఎఫెక్టివ్‌గా మార్చాల్సి ఉందని.. చంద్రబాబు భావిస్తున్నారు. ఇక నుంచి వీటిని 'విజన్ యూనిట్స్'గా పిలుస్తామని.. ఇవి ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా మాత్రమే కాకుండా, గ్రామీణ వికాసానికి విజనరీ ప్లాన్‌లు రూపొందించే యూనిట్లుగా పనిచేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను జగన్ సీఎంగా ఉన్నప్పుడు తీసుకు వచ్చారు. ప్రతి రెండు వేల మందికి ఓ సచివాలయాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, పట్టణాల్లో వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. వాటిలో ఒక్కో దాంట్లో పదమూడు మంది సిబ్బందిని నియమించారు. పంచాయతీ కార్యాలయాలు చేయాల్సిన పనులన్నీ గ్రామ, వార్డు సచివాలయాలు చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో సిబ్బందికి పని ఉండటం కష్టమయింది. నియామకాలపైనా ఎన్నో వివాదాలు వచ్చాయి. ప్రభుత్వం మారిన తరవాత సచివాలయ ఉద్యోగుల్ని ఎక్కువగా ఎలా ఉపయోగించుకోవాలన్నదానిపై కసరత్తు జరిపారు. వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. కొంత మందితో పెన్షన్లు పంపిణీ చేయిస్తున్నారు. మిగిలిన వారికి కొత్త బాధ్యతలు అప్పగించాలని.. మొత్తం వ్యవస్థను సంస్కరించాలని నిర్ణయించారు. అందుకే విజన్ యూనిట్స్ గా మార్చాలని డిసైడయ్యారు.

# పాదయాత్రకు సిద్ధమౌతున్న బోడె రామచంద్ర యాదవ్

తిరుపతి, శ్రీకాకుళం, నవంబర్ 7, ఏపీలో ప్రతిపక్ష పార్టీ లేదు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంతో అసెంబ్లీకి హాజరు కావడం లేదు జగన్మోహన్ రెడ్డి. వారంలో నాలుగు రోజులు పాటు బెంగళూరులో.. మూడు రోజులపాటు తాడేపల్లి కి వచ్చి వెళు _న్నారు జగన్మోహన్ రెడ్డి. మధ్య మధ్యలో కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు భరోసా ఇచ్చేవారు కరువయ్యారు. మొన్న తుఫాన్ వెళ్లిపోయిన వారం రోజుల తర్వాత బాధితులను పరామర్శించడం విమర్శలకు గురిచేసింది. జగన్మోహన్ రెడ్డి తీరు ఇలా ఉంటే మిగతా రాజకీయ పక్షాల పనితీరు కూడా అలానే ఉంది. రాజకీయ విమర్శలు చేయడంలో దూకుడు ప్రదర్శించే కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల.. ఇప్పుడు మాత్రం కనిపించకుండా మానేశారు. ప్రజలు సమస్యల్లో ఉంటే కనీసం పరామర్శించిన దాఖలాలు లేవు. వామపక్షాల ది అదే పరిస్థితి. ఇటువంటి తరుణంలో ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు సిద్ధపడుతున్నారు బోడె రామచంద్ర యాదవ్. భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు. ఏపీ ప్రజల్లో పట్టు పెంచుకునేందుకు ఆయన కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.బోడె రామచంద్ర యాదవ్ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో సుపరిచితమైన పేరు. అయితే కోస్తాతో పాటు రాయలసీమలో ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ గోదావరి తో పాటు ఉత్తరాంధ్రలో సైతం తన పేరు మార్మోగేలా చూడాలని చూస్తున్నారు. భవిష్యత్తు రాజకీయాలను అంచనా వేసుకుని అడుగులు వేస్తున్నారు. 2024 ఎన్నికల కు ముందు గ్రాండ్ గా తన పార్టీని ప్రారంభించారు. కేవలం తన సొంత నియోజకవర్గ పుంగనూరులో పట్టు కోసం తపించిన ఆయన బీసీ నినాదంతో బీసీవై పార్టీని ఏర్పాటు చేశారు. ముందుగా అదో పార్టీ ఉందని గుర్తించుకునేలా చేశారు. ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లి తనను గుర్తించాలని కోరనున్నారు.కాశీ బుగ్గ తొక్కిసలాట ఘటనకు సంబంధించి బాధితులను ఇటీవల రామచంద్ర యాదవ్ పరామర్శించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తు రాజకీయాలు చేసేందుకు రామచంద్ర యాదవ్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసేందుకు సిద్ధపడినట్లు సమాచారం. తద్వారా బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీగా బీసీవై పార్టీని తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. అదే సమయంలో ఏపీలో కూటమికి ధీటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడక పోవడానికి కూడా గుర్తించారు. అందుకే జగన్ కంటే ప్రజల్లోకి ముందుగా వెళ్లి వారికి దగ్గర ఏ ప్రయత్నం చేస్తున్నారన్నమాట. మరి ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# నేడు అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవం




అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రోగ లక్షణాల సూచిక పాత్రను ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ (ఇఎస్ఆర్), రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా (ఆర్ఎస్ఎన్ఎ), అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ (ఎసిఆర్) కలిసి సంయుక్తంగా 2012లో ఈ దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200లకు పైగా జాతీయ, ఇతర సంస్థలు ఈ అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. ఎక్స్-రేను కనుగొన్న రోజును పురస్కరించుకొని ఈ దినోత్సవం జరుపబడుతోంది. 2011లో ప్రారంభించిన యూరోపియన్ రేడియాలజీ దినోత్సవం, ఆ మరుసటి సంవత్సరం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవంగా మార్చబడింది. ఎక్స్-రే కిరణాలను కనుగొన్న విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ వర్ధంతి సందర్భంగా 2011, ఫిబ్రవరి 10న యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ ఆధ్వర్యంలో మొదటి, ఒకేఒక యూరోపియన్ రేడియాలజీ దినోత్సవం జరిగింది. ఆ దినోత్సవం విజయవంతం అవడంవల్ల దీనిని అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవంగా నిర్వహించడానికి యూరోపియన్ సొసైటీ ఆఫ్ రేడియాలజీ సంస్థ రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా, అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ సంస్థల సహకారం తీసుకుంది. ఈ దినోత్సవం రోంట్జెన్ వర్ధంతి రోజు నుండి అతను ఎక్స్-రే కనుగొన్న తేదీకి (నవంబరు 8) మార్చాలని కూడా నిర్ణయించారు. 2011, నవంబరు 28న చికాగోలో జరిగిన రేడియోలాజికల్ సొసైటీ ఆఫ్ నార్త్ అమెరికా వార్షిక సమావేశంలో మూడు వ్యవస్థాపక సంఘాలు నవంబరు 8వ తేదీని అధికారికంగా ధృవీకరించాయి. 1895, నవంబరు 8న విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ కాథోడ్ కిరణాలను పరిశోధించేటప్పుడు అనుకోకుండా ఎక్స్-రే కిరణాలను కనుగొనడంతో రేడియాలజీ వైద్య విభాగానికి పునాది పడింది. ఈ ఆవిష్కరణ రోగ లక్షణాల సూచికకు వివిధ పద్ధతులను చేర్చడానికి, ఆధునిక వైద్య అంశంగా స్థిరపడింది. ప్రపంచవ్యాప్తంగా రేడియోలాజికల్ సంస్థలు నిర్వహించే వేడుకలకోసం నవంబరు 8 తగిన రోజుగా ఎంపిక చేయబడింది.

## వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు

### - జిల్లా వ్యాప్తంగా ఒకేసారి వందేమాతరం గీతాలాపన











నారాయణపేట వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లలో ఉదయం 10:00 గంటలకు వందేమాతరం గీతాన్ని గౌరవప్రదంగా ఆలపించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆర్ఐ నరసింహ, సిఐ శివ శంకర్ ల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని దేశభక్తి భావాలతో వందేమాతరం గీతాన్ని పాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ . వందేమాతరం మన జాతీయ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక. ఈ గీతం దేశభక్తిని మళ్లీ మళ్లీ గుర్తు చేస్తుంది" అన్నారు.అదే తరహాలో అన్ని పోలీస్ స్టేషన్లలో కూడా అధికారులు, సిబ్బంది ఉదయం 10:00 గంటలకు గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్ పురుషోత్తం, శివ శంకర్ మద్దయ్య, శిరీష,గాయత్రి, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# రెట్టింపైన కొండగట్టు సేవల ఖర్చు

కరీంనగర్, నవంబర్ 7, తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న భక్తులకు ఆలయ అధికారులు షాకింగ్ వార్త చెప్పారు. పలు రకాల ఆర్జిత సేవల టికెట్ ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలను ఒకేసారి డబుల్ చేశారు. పెరిగిన ధరలు ఈ నెల అనగా నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయని ఈవో తెలిపారు. భక్తులు దీన్ని గమనించాలని కోరారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న భక్తులకు అలర్ట్.. ఆర్జిత సేవల టికెట్ ధరలను పెంచినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ బుధవారం నాడు వెల్లడించారు. ఏ టికెట్ ధర ఎంత పెరిగింది అంటే.. చందన పూజ టికెట్ ధర గతంలో రూ.800 ఉండగా.. ఇప్పుడు దాన్ని ఏకంగా 1500 రూపాయలకు పెంచారు. అలానే రూ.400 ఉన్న అంతరాలయ దర్శనం టికెట్ ధరను రెట్టింపు చేశారు. అంటే 400 నుంచి రూ.800లకు పెంచారు.అలానే ప్రస్తుతం శాశ్వత అభిషేకం టికెట్ ధర రూ. 1,116 ఉండగా.. దాన్ని ఏకంగా ఒకేసారి రూ. 10 వేలకు పెంచారు.ఇదేకాక ఆలయంలో కొత్తగా అనేక రకాల ఆర్జిత సేవలు ప్రవేశపెట్టినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం సుప్రభాత సేవ సమయంలో.. స్వామి వారిని దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక దర్శన టికెట్ రూ.1000 తీసుకొచ్చారు. అలానే శని గ్రహ పీడ నివారణ పూజ టికెట్ ధరను రూ.1000గా నిర్ణయించారు. మన్యసూక్త హోమం కోసం రూ. 2000, వడమాల టికెట్ను రూ.1,116గా నిర్ణయించారు. పెరిగిన వివధ దర్శన, పూజా టికెట్ ధరలు నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి అని ఆలయన ఈవో తెలిపారు. భక్తులు దీన్ని గమనించవల్సిందిగా కోరారు.అలాగే ఆలయానికి కొత్తగా పీఆర్వో కార్యాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. గుడిచి చెందిన 11 ఎకరాల భూమిని చదును చేసి లీజుకు ఇస్తామన్నారు. మూలవిరాట్టుకు 60 సంవత్సరాల నుంచి చందనం తొలగించలేదన్నారు. కమిషనర్ నుంచి ఆదేశాలు రాగానే చందనం తొలగింపు కార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. ఆ తర్వాత బేతాళునికి చందనోత్సవం నిర్వహిస్తామన్నారు.ఇదిలా ఉంటే కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నాడు కొండగట్టులో గిరి ప్రదక్షిణ అంగరంగా వైభవంగా జరిగింది. ఎన్నడూ లేని విధంగా సుమారు 7 వేల మంది భక్తులు పాల్గొన్నారు. కార్తీక పూర్ణమి, గురునానక్ జయంతి సందర్భంగా హాలీడే కావడంతో భక్తులు భారీగా తరలివచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

# సమస్యల వలయంలో రామచంద్రాపురం

మెదక్, నవంబర్ 7, పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన మున్సిపల్ ఫంక్షన్ హాల్ ఇప్పు డు ప్రజలకు అందుబాటులో లేకపోగా నిర్లక్ష్యం, అసాంఘిక చర్యలకు అడ్డాగా మారింది. ప్రజా సౌకర్యార్థం నిర్మించిన ఈ భవనం చుట్టుపక్కల చెత్త, పగిలిన గాజు సీ సాలు, మలినాలు పేరుకుపోవడంతో ప్రాం గణం దుర్వాసనతో నిండిపోయింది.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాళ్ళలో పేద, మధ్య తరగతి కుటుంబీకులు శుభకార్యాలు చేసుకోవడానికి లక్షలాది రూ పాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మధ్య తరగతి కుటుం బాలకు అందుబాటులోకి తీసుకువచ్చేందు కు ప్రభుత్వ నిధులతో ఫంక్షన్ హాల్ ను రూ.8 కోట్లతో నిర్మాణం చేసి ప్రారంభించా రు.ఈ ఫంక్షన్ హాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ పర్యవేక్షణ లోపం కా రణంగా ఇప్పటి వరకు ఎవరు కూడా అం దులో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదు. ఫంక్షన్ హాల్ నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం మున్సిపాలిటీకి చెందుతుంది. సరియైన పర్యవేక్షణ, నిర్వహణ చేసివుంటే తెల్లాపూర్ మున్సిపాలిటీకి సరియైన ఆదా యం వచ్చేదని ప్రజలు వాపోతున్నారు. ఫంక్షన్ హాల్ వెనుకభాగం పూర్తిగా చెత్తతో కప్పబడి ఉండగా, రాత్రివేళల్లో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవిస్తూ అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ఈ హాల్ ఇంత దయనీయ స్థితిలో ఉండటం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన ఈ భవనం ఇంత చెత్తగా మార డం బాధాకరమని, తక్షణమే అధికారులు స్పందించి శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అంతేగాకుండా ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో భద్రతా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలను అధికారులు అరికట్టాలని డి మాండ్ చేస్తున్నారు. కాగా ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ విజయ్కుమార్ వివరణ కోసం ప్రయత్నించగా ఆయన అందు బాటులో లేరు.

# పర్యావరణ రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

## మర్రి శశిధర్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, నవంబర్ 7, 2025:సాక్షం మరియు గైఆ క్లబ్ల ఆధ్వర్యంలో ఐస్ఫై లా స్కూల్, హైదరాబాద్ నిర్వహించిన మోడల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (Model COP) 2025 ఈ రోజు ఐఎఫ్హైఈ క్యాంపస్లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ సమస్యలపై అవగాహన, చర్చ మరియు రాజనీతిని ప్రోత్సహించే వేదికగా నిలుస్తోంది. ముఖ్యంగా వాతావరణ మార్పు మరియు స్థిరమైన అభివృద్ధిపై దృష్టి సారించడం ఈ సదస్సు ప్రత్యేకత.

ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన మర్రి శశిధర్ రెడ్డి , మాజీ ఉపాధ్యక్షులు (NDMA), మాట్లాడుతూ పర్యావరణ రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. సామాజిక మరియు పర్యావరణ అంశాలపై ఐస్ఫై లా స్కూల్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. "సంస్థ సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు విలువైన కార్యక్రమాలు చేపడుతోంది" అని పేర్కొన్నారు. అలాగే సాక్షం మరియు గైఆ క్లబ్లు ఈ మోడల్ సీఓపీని నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించారని అభినందించారు.



అతిథి ప్రత్యేకులు ప్రొ. కె. పురుషోత్తం రెడ్డి , ప్రముఖ పర్యావరణవేత్త మరియు విద్యావేత్త, ఈ సందర్భంగా సస్టైనబిలిటీ, పాలసీ అడ్వకసీ, యువత వాతావరణ చర్యల్లో పోషించాల్సిన కీలక పాత్ర గురించి విలువైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

డా. ఎ. అరుణ్ కుమార్ , అసిస్టెంట్ డీన్ (స్టూడెంట్ యాక్టివిటీస్), మాట్లాడుతూ ఐస్ఫై లా స్కూల్ విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించే దిశగా కృషి చేస్తోందని చెప్పారు. మోడల్ సీఓపీ 2025 వంటి కార్యక్రమాలు భారతదేశం వాతావరణ మార్పులకు సిద్ధంగా ఉండే దిశగా యువతలో విమర్శనాత్మక ఆలోచనలను పెంచుతాయని ఆయన పేర్కొన్నారు.



గైఆ క్లబ్ కోఆర్డినేటర్ శ్రీ డి.వి.ఎన్. మూర్తి మోడల్ సీఓపీ కార్యక్రమ సమీక్షను అందించగా, సాక్షం కోఆర్డినేటర్ శ్రీ సేట్టి హృదయ్ తేజ్ కృతజ్ఞతలు తెలిపారు.

డైరెక్టర్ ప్రొ. రవిశేఖరరాజు మాట్లాడుతూ, మోడల్ సీఓపీ 2025 పర్యావరణ పరిరక్షణ పట్ల చైతన్యం కలిగిన నాయకులను తీర్చిదిద్దడంలో మరియు స్థిరత్వం, పౌర భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంలో ఐస్ఫై లా స్కూల్ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ. మొహమ్మద్ అక్బర్ ఖాన్, ప్రొ. హేమలతా దేవి, డా. గౌరి బి. చనాల్, డా. రవీంద్రనాథ్, డా. ఎస్. కన్నన్, బారా? జోషి, డా. గీతా ప్రియదర్శిని, తేజస్విని శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జూబ్లీ ఓటర్లు ఎటూ..

హైదరాబాద్, నవంబర్ 7, తెలంగాణలో జూబ్లీహిల్ ఉప ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ ప్రచార జోరు పెంచాయి. నవంబర్ 11న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రచారంలో వినూత్న పద్ధతులు అవలంబిస్తోంది. పవర్పాయింట్ ప్రజంటేషన్ల ద్వారా కేటీఆర్ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజల మధ్య ఎండగడుతున్నారు. ఇక అధికార కాంగ్రెస్ ఇక్కడ గెలిచి హైదరాబాద్పై పట్టు సాధించాలని భావిస్తోంది. ఇక బీజేపీ కూడా తర్వాత అధికారం తమదే అని నిరూపించాలంటే.. జూబ్లీహిల్స్ గెలవాలని భావిస్తోంది. ఈ క్రమంలో ఈ ఎన్నికలు ఇక్కడి

ఓటర్లకు కూడా ఓపరీక్షగా మారాయి. జూబ్లీహిల్స్ రెండు సార్లు విజయాన్ని అందుకున్న బీఆర్ఎస్ ఈసారి ప్రజలకు చేసిన అభివృద్ధి పనుల జాబితాను చూపిస్తూ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో ఉంది. రహదారులు, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, ప్రజా సేవల విస్తరణ అనే అంశాలను ప్రధానంగా ప్రచారంలో వినిపిస్తోంది. పేదలకు అండగా, ధనికులకు సౌకర్యాలుగా రెండు వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పుకుంటోంది.ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, జూబ్లీహిల్స్లో మాత్రం ప్రత్యక్ష పనుల కంటే విమర్శలపై దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేకుండా పోయిందని చెబుతూ ప్రజాభిప్రాయాన్ని

ప్రభావితం చేయాలని చూస్తోంది. గెలిస్తే పనులు చేస్తామని నమ్మకం కల్పించే ప్రయత్నంలో ఉంది. కానీ ఇప్పటిదాకా చేసిన పనుల జాబితా లేకపోవడం ఓటర్లలో చర్చనీయాంశమవుతోంది.బీజేపీ జూబ్లీహిల్స్ను తెలంగాణలో ఎదుగుదలకు ప్రారంభ వేదికగా చూస్తోంది. "దేశవ్యాప్తంగా మేము పాలిస్తున్నాం, తెలంగాణలో కూడా ఎదగాలంటే ఈ సీటు అవసరం" అనే నినాదంతో ప్రచారం చేస్తోంది. స్థానిక అభ్యర్థి కన్నా పార్టీ బ్రాండ్ ప్రభావంపై ఆధారపడుతున్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తుంది.ఓటర్ల ముందున్న ప్రధాన ప్రశ్న ? బీఆర్ఎస్ గతంలో చెప్పిన అభివృద్ధి నిజమా, కాదా? కాంగ్రెస్ అధికార పార్టీగా ఉన్నందున నిధుల ప్రాధాన్యం దృష్టిలో ఉంచి ఓటు వేస్తారా? లేక జాతీయ స్థాయిలో ఉన్న బీజేపీకి స్థానికంగా అవకాశమివ్వాలా? అనే మూడు కోణాలు ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల గమ్యాన్ని నిర్ణయిస్తాయి. జూబ్లీహిల్స్ ఓటర్ ధోరణి నగరంలో రాబోయే ఎన్నికల దిశను సూచిస్తుంది. రాజకీయ పార్టీలు వాగ్దానాల సుదీర్ఘ జాబితా కంటే ప్రజలు చూసిన అభివద్ధినే తూకం వేస్తేనే ఈ పోరు ప్రజాస్వామ్య శక్తిని సార్థకం చేస్తుంది.

జనసేన, టీడీపీ ఎటూ

తెలంగాణలో ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. జూబ్లీహిల్స్ ఫలితాలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకమే. అక్కడ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య ప్రధానంగా పోటీ ఉంది. బిజెపి సైతం గట్టిగానే ప్రయత్నం చేస్తోంది. ట్రయాంగిల్ ఫైట్ లో నువ్వా నేనా అన్నట్టు పరిస్థితి ఉంది. ఇది గులాబీ పార్టీ సిట్టింగ్ స్థానం. దీంతో ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ సైతం గట్టిగానే పోరాడుతోంది. ముస్లింలను తమ వైపు తిప్పుకునేందుకుగాను అజారుద్దీన్ కు ఏకంగా మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఒకవైపు అధికారం, ఇంకోవైపు సామాజిక ఈక్వేషన్స్ నడుమ విజయం సాధిస్తాం అన్న ధీమాలో ఉంది కాంగ్రెస్ పార్టీ. కానీ సర్వేలు మాత్రం బిఆర్ఎస్ వైపు మొగ్గ చూపుతున్నాయి. ఇటువంటి తరుణంలో ఆ నియోజకవర్గంలో ఎంతో కొంత క్యాడర్ ఉన్న తెలుగుదేశం పార్టీ వైపు ప్రధాన పార్టీలు చూస్తున్నాయి.వాస్తవానికి భారతీయ జనతా పార్టీకి(టిడిపి తో పాటు జనసేన మద్దతు ప్రకటించాలి. కానీ బిజెపి అడిగిందో.. లేదో తెలియదు కానీ జనసేన పార్టీ తరఫున బిజెపి మద్దతు ప్రకటన వచ్చింది. కానీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రాలేదు. తెలంగాణకు చెందిన జనసేన నేతలు బిజెపికి మద్దతు ప్రకటించారు. అయితే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ మద్దతు ఎవరికీ అనే ప్రశ్న వినిపిస్తోంది. ఇప్పటివరకు టిడిపి నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే మెజారిటీ టిడిపి శ్రేణులు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇప్పటికీ రేవంత్ రెడ్డి తమ వాడు అన్న అభిప్రాయం టిడిపి క్యాడర్లో ఉంది. అందుకే అన్నదికారికంగా టిడిపి శ్రేణులు కాంగ్రెస్కు జై కొడుతున్నాయి.మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థి కుటుంబ నేపథ్యం అంతా తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా ఉంటుంది. ఆపై చంద్రబాబు కుటుంబంతో చనిపోయిన ఎమ్మెల్యే సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2014లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా టిడిపి నుంచి గాంధీ గెలిచారు. తరువాత గులాబీ పార్టీలో చేరిపోయారు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లోనే ఆయన ఆ పార్టీలో చేరాల్సి వచ్చింది. కానీ చంద్రబాబు కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు. దీంతో తెలుగుదేశం పార్టీకి చెందిన కమ్మ సామాజిక వర్గం కొంతవరకు గాంధీకి మద్దతు తెలుపుతోంది. అయితే బిజెపి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాత్రం తమకు టిడిపి తో పాటు జనసేన మద్దతు ఉందని చెబుతున్నారు. అయితే టిడిపి అధికారిక ప్రకటన చేస్తుందా? లేకుంటే పార్టీ శ్రేణుల ఇష్టానికి వదిలేస్తుందా? అన్నది చూడాలి.

## రైతులకు సీఐ వార్నింగ్

గద్వాల ప్రభుత్వం పత్తిని కొనడం లేదని జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన రైతులపై సిఐ రవిబాబు రెచ్చిపోయారు. గద్వాల జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో పత్తి నల్లగా ఉందని పంటను కొనడం లేదని, ఉండవెల్లి స్టేజి సమీపంలో జాతీయ రహదారి 44పై రైతులు ధర్నాకు దిగారు. చిన్న చిన్న సమస్యలకు జాతీయ రహదారిపై ధర్నా చేస్తే ఊరుకోమని రైతులపై సీఐ రవిబాబు రెచ్చిపోయారు.

# ఒంటిచేత్తో నడిపిస్తున్న కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 7, పదిహేనేళ్లకు పైగా ఎమ్మెల్యేగా.. పదేళ్లు మంత్రిగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనుభవం ఉన్న కల్వకుంట్ల తారకరామారావు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పార్టీ కార్యకలాపాలు, ప్రభుత్వంలో ఉన్నప్పుడు పరిపాలన.. తండ్రి కేసీఆర్ బాటలో తను నడుస్తూ, ఆయనకు చేదోడువాదోడుగా ముందుకు సాగిన కేటీఆర్ ప్రస్తుతం అన్ని బాధ్యతలను తనే నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే పలు ఎన్నికల బాధ్యతను విజయవంతంగా పూర్తిచేసిన కేటీఆర్, రాజకీయ ప్రస్థానంలో జూబ్లీహిల్స్ మరో మైలురాయిగా నిలువబోతుంది. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం నల్లేరుపై నడకగానే ఉంది. ఈ ఉపఎన్నికల తీరు తెన్నులపై పలు సంస్థలు నిర్వహించిన సర్వే నివేదికలు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి. వాస్తవానికి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలిచేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జూబ్లీహిల్స్‌లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నా యి. ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగులుతుందని పలు సర్వేలు చెబుతు న్నాయి. అయితే జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ సాధించబోయే విజయానికి సంబం ధించిన ఘనత.. ప్రచారాన్ని ముందుండి ఒంటిచేత్తో నడిపించిన కేటీఆర్‌కే దక్కుతుంది. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రభావం రాష్ట్రమంతటా వ్యాపించే అవకాశం లేకపోలేదు. తెలంగాణలోని అన్నివర్గాల్లో కేటీఆర్ పట్ల విశ్వాసం పెరుగుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలోని ఉన్నతాధికారులు మొదలుకుని అటు వ్యాపారులు, ప్రభుత్వ నిర్ణయాల బాధితులు కేటీఆర్‌ను కలిసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొందరు అధికారులు, వాణిజ్యవేత్తలు ఇప్పటికే ఆయనతో టచ్‌లో ఉన్నారు. కాంగ్రెస్‌పై అసంతృప్తి పెరుగుతున్నదని చెప్పడానికి ఈ పరిణామం నిదర్శ నంగా ఉందని పరిశీలకులు చెబుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేస్తున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మరింత పటిష్టంగా రంగంలోకి దిగారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయన పార్టీ కార్యకర్తల్లో ఉత్సా హాన్ని నింపుతున్నారు. కాంగ్రెస్ ప్రభు త్వ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అవినీతి, వాగ్దానాల అమలుపై విమర్శల బాణాలు ఎక్కుపెడుతూ బీఆర్ఎస్ వైపు ప్రజల దృష్టిని తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు పార్టీ అంతర్గతంగా కూడా కేటీఆర్ తన ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకున్నారు. మీడియా ద్వారా బీఆర్ఎస్ అజెం డాను మళ్లీ తెరపైకి తీసుకురావడం వంటి చర్యలు ఆయన దూకుడుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి. ఈ దూకుడులో భాగంగా పార్టీ పునరుద్ధరణ, పాలక పక్షంపై తీవ్ర విమర్శలు, కొత్త తరం నాయకత్వాన్ని ప్రోత్సహించడం, అభివృద్ధి, ఐటీ, ఇన్నోవేషన్ అం శాలపై మళ్లీ చర్చకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకుంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకుంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ ముఖచిత్రంగా నిలుస్తున్న కేటీఆర్ దూకుడు తెలంగాణ రాజకీ యాల్లో కొత్త చర్చకు దారితీస్తోంది. హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. వైద్యరంగం, విద్యా వ్యవస్థ, మిషన్ భాగీరథ, రైతుబంధు వంటి పథకాల అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ పునర్నిర్మాణంపై కేటీఆర్ ప్రధానంగా దృష్టి సారిం చారు. గ్రామస్థాయిలో యూత్ కమిటీలు, మండల స్థాయిలో కోఆర్డినేటర్లు, జిల్లా స్థాయిలో వర్కింగ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీలో శక్తివంతమైన మార్పులకు కేటీఆర్ శ్రీకారం చుడుతున్నారు. జిల్లాలవారీగా సమన్వయకర్తల నియామకాలు, యువతకు పెద్ద పీట, సోషల్ మీడియా టీంల బలోపేతం వంటి వ్యూహాత్మక అడుగుతు వేస్తున్నారు. కేసీఆర్ తరచూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోయినా కేటీఆర్ నాయకత్వం పార్టీని నూతన దిశలో నడిపే ప్రయత్నం చేస్తున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐటీ, పట్టణాభివృద్ధి మంత్రిగా పనిచేసిన సమయంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దిన నాయ కుడిగా కేటీఆర్‌కు గుర్తింపు ఉంది. ఇప్పుడు ఆ ఇమేజ్‌ను రాజకీయ పునరుద్ధరణలో ఆయుధంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల్లో మళ్లీ పెరుగుతున్న ఆదరణ, పార్టీ పునర్నిర్మాణం వంటి పరిణామాలు కేటీఆర్‌ను తెలం గాణ రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మార్చే అవకాశం ఉంది. ప్రస్తు తం కొనసాగుతున్న కేటీఆర్ దూకుడు రాబో యే ఎన్నికల రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చనున్నది. పార్టీ పునర్నిర్మాణం తో ప్రభుత్వ విధానాలను కేటీఆర్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు. అవినీతి, నిర్వాహక లోపాలు, యువత నిరుద్యోగం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వా న్ని నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలోనే తెలం గాణ ప్రగతి సాధ్యమని ప్రజలకు పిలుపునిస్తున్నారు. అయితే ఈ పరిణామాలన్నీ భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను కీలక స్థానంలో నిలబెట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ హవా రోజురోజుకూ పెరుగుతున్నది. అయితే ఇటీవల కాలంలో రాష్ట్రంలోని ఉన్నతాధికారు లు, వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు కేటీఆర్‌ను కలిసేందు కు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇది తీవ్ర చర్చనీయాంశమవుతు న్నది. అయితే ఈ విషయం బహిర్గ తం కాకపోయినా బీఆర్ఎస్ తిరిగి బలపడుతుంద న్న సంకేతంగా రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది. కేటీఆర్ ఐటీ, పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్న కాలంలో రూ పొందించిన పలు ప్రాజెక్టులు ప్రస్తుతం మళ్లీ చర్చలోకి వస్తున్నాయి. కొం తమంది సీనియర్ అధికారులు ఆయనను కలవడం ద్వారా హైదరా బాద్ మెట్రో విస్తరణ, టీఎస్ఐపాస్ ప్రాజెక్టులు, డిజిటల్ సిటీ విస్తరణ వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. వీటిని కేవలం పరి పాలనా సమావేశాలుగా కాకుండా రాబో యే ఎన్నికల దిశగా వ్యూహాత్మక మం తనాలుగా విశ్లే షకులు అభిప్రా యపడు తున్నారు. ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రా రంగాలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు కూడా కేటీఆర్‌ను కలుస్తున్నారు. వీరిలో కొందరు ఆయనకు గత బీఆర్ఎస్ పాలనలో పెట్టుబడి వాతావరణం బాగుండేదని, ప్రస్తు తం విధానా లపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది. ఇది కేటీఆర్ పట్ల వ్యాపార వర్గాల్లో మళ్లీ పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా భావిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్రంలోని ఆయా వర్గా లు ప్రభుత్వ నిర్ణయాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. ఈ విషయం లో కేటీఆర్ బాధితుల పక్షానా నిలబడి వారి సమస్యల పరిష్కారాని హామీ ఇస్తున్నారు. అందరికీ భవిష్యత్‌పై భరోసా కల్పిస్తున్నారు. అయితే ప్రస్తుతం కేటీఆర్ దూకుడు, ఈ భేటీలు, మీడియా చర్చలు చూస్తుంటే బీఆర్ఎస్ మళ్లీ పటిష్టంగా మారుతున్నదని స్పష్ట మవుతుంది. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయ సమీకరణాలు కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలతో తెలంగాణ రాజకీయాలు ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత కూడా బీఆర్ఎస్ పునర్ని ర్మాణంలో భాగంగా కేటీఆర్ ఇదే దూకుడు కొనసాగిస్తారా పలువురు అంచనా వేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల అనంతరం కేటీఆర్ పొలిటికల్ ఇమేజ్ మరింత పెరగనున్నది. అయితే ప్రస్తుతం కేటీఆర్ తన ప్రసంగాల్లో 'ప్రజా పాలన వర్సెస్ పదేళ్ల ప్రగతి పాలన' పేరిట ప్రచారం చేశారు. ఈ నినాదాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే దిశగా వ్యూ హాలు రచించే అవకాశం

ఉంది. కేటీఆర్ దూకుడు వ్యవహరిస్తుండటంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ప్రస్తుతం కేటీఆర్ ప్రదర్శించే దూకుడు కేవలం వ్యక్తిగత రాజకీయం కాదని, బీఆర్ఎస్ భవిష్యత్ దిశను నిర్ణయించే ప్రాధాన్య మైన ఉద్యమంగా మారుతోందరి విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. '2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం' అని స్పష్టమైన సందేశం ఇస్తూ బీఆర్ఎస్ పార్టీని కేటీఆర్ ముందుకు నడిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన పర్యటనలు, సమీక్షలు, వ్యూహాత్మక భేటీలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కేటీఆర్‌ను కలవడానికి ఐటీ, ఇన్‌ఫ్రా, విద్య, హెల్త్ రంగాల ప్రముఖులు వస్తున్న క్రమంలో పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్ దిశపై చర్చలు జరుగుతున్నాయి. ఇది కేటీఆర్‌కు పరిపాలనా స్థాయిలోనూ మద్దతు పెరుగుతోందనే సూచనగా కనిపిస్తోంది. అయితే జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల ప్రభావం భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలపై తప్పకుండా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటు జూబ్లీహిల్స్‌లో, అటు భవిష్యత్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ క్యాడర్‌ను కేటీఆర్ సన్నద్ధం చేస్తున్నారు.

## ఎస్ ఐ ఫిట్నెస్ వ్యాయామ శాలను ప్రారంభించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 7 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక బోనకల్ క్రాస్ రోడ్డు లోని నూతనంగా నిర్మించిన %టా×% ఫిట్నెస్ వ్యాయామ శాలను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ అనంతరం ఫిట్నెస్ సెంటర్ నిర్వాహకుడు షేక్ ఇమ్రాన్ ను అభినందించారు ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఫిట్నెస్ సెంటర్ మహిళలకు పురుషులకు ఏర్పాటు చేయబడిందని అన్నారు మారుతున్న కాలంలో ప్రజలు ఉద్యోగ వ్యాపారాల్లో ఉండి కాలానుగుణంగా సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు అధిక బరువు కు లోను అవుతూ ఉంటారు కానీ ప్రజలు ఇలాంటి టైంలో కాలానుగుణంగా ఫిట్నెస్ సెంటర్లను ఉపయోగించుకొని బాడీని ఆరోగ్యంగా ఫిట్నెస్ గా ఉండేటట్టు చూసుకోవాలని అన్నారు ఈ ఫిట్నెస్ సెంటర్లో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ సిరాజ్ మహమ్మద్ ఆశ్రిఫ్ బెల్లంకొండ వాసు సమీర్ లతీఫ్ కుక్కల మహేష్ పత్తికొండ శ్రీనివాసు నాగండ్ల దీపక్, చౌదరి క్రాంతి మరియు ముస్లిం నాయకులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పంచలింగాల్ లో వందేమాతరం గేయ సామూహికత ఆలాపనలో పాల్గొన్న సెక్రెటరీ సాయికిరణ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 7 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా :** మర్పల్లి, పంచలింగాల్ పాఠశాలలో 150 వసంతాలు పూర్తి చేసుకున్న వందేమాతరం గేయం సందర్భంగా మళ్లీ ఆ మధురమైన గేయాన్ని పూర్తిగా పాడి ఆస్వాదించడం జరిగిందని తెలిపారు కోటి కోట్ల ధనులతో మధురంగా పాడే పాట వందేమాతరం నీవే జ్ఞానము నీవే ధర్మం నీవే వృద్ధి నీవే మర్మం నీవే ప్రాణం మా ప్రాణాత్మదేహానికి శక్తి ప్రశాంతమైన కళకళలాడే పచ్చని పైరులతో నిండిన నా భారతదేశం అనిఅ మధురమైన గీతంలో ఉంది వందేమాతరం పాడుతుంటేనే ఒక రకమైన ఫీలింగ్ కొత్తగా స్పిరిట్ వచ్చినట్టుగా ఆనందం ఉప్పొంగినట్టుగా ఆ పాటలో ఊహించని ఒక కొత్త తేజస్సు ఆస్వాదించినట్టు చాలా మధురంగా ఉంటుంది ఆ గేయం భారత దేశంలో 150 సంవత్సరలు పూర్తి అయిన సందర్భంగా ఉపాధ్యాయుల్లో విద్యార్థుల్లో వేలకోట్ల గొంతులో ఈరోజు ఈ గేయం పాడడం మహా ఆనందకరమని తెలిపారు చక్కటి గీతాలాపన కార్యక్రమంలో సెక్రటరీ సాయికిరణ్ ఉపాధ్యాయులు కేశవులు టీచర్స్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు

## వందేమాతరం 150 ఏళ్ల జాతీయ ఉత్సవం'లో పాల్గొన్న పీఐబీ హైదరాబాద్




2025 నవంబర్ 7 సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), డీపీడీ యూనిట్లతో కలిసి హైదరాబాద్‌లోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఈ రోజు భారతదేశ జాతీయ గేయం "వందేమాతరం" 150వ వార్షికోత్సవాన్ని దేశభక్తి భావనతో ఉత్సాహంగా నిర్వహించింది.

అధికారులు, సిబ్బంది 'వందేమాతరాన్ని' సామూహికంగా ఆలపించారు. మాతృభూమి పట్ల ఐక్యత, భక్తిని చాటుతున్న ఈ గేయం అందిస్తోన్న వెలకట్టలేని కాలాతీత సందేశాన్ని తెలియజేసేలా కార్యాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సీబీసీ హైదరాబాద్ సిబ్బంది కూడా ఉల్లాసభరితమైన నృత్య ప్రదర్శన చేశారు. పీఐబీ హైదరాబాద్ ఏడీజీ శ్రీమతి శ్రుతి పాటిల్ (ఐఐఎస్) మాట్లాడుతూ.. ఈ గేయానికి ఉన్న అసలైన, పరివర్తనాత్మక స్ఫూర్తితో పౌరులను తిరిగి అనుసంధానించడానికి, ఈ గేయ వారసత్వాన్ని భవిష్యత్ తరాల మనస్సుల్లో నిక్షిప్తమై ఉండేలా చూడటానికి దేశవ్యాప్తంగా ఉత్సవాలను నిర్వహించాలన్న ప్రతిపాదనకు 2025 అక్టోబర్ 1న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు.

బంకిమ్‌చంద్ర ఛటర్జీ 'వందేమాతరాన్ని' రచించి 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తవుతోంది. ఇది మొదటగా 1875 నవంబర్ 7న బంగాదర్శన్ అనే సాహిత్య పత్రికలో ప్రచురితమైంది. 'ఆనందమఠ్' అనే నవలలో భాగంగా ఆయన దీనిని రచించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ఏడాది పొడవునా జరిగే ఉత్సవాలను ప్రారంభించారు. పీఐబీ హైదరాబాద్, సీబీసీ హైదరాబాద్, డీపీడీ, సీబీఎఫ్‌సీ అధికారులు, సిబ్బంది ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. తద్వారా దేశభక్తి, ఐక్యతను చాటుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న '150 ఏళ్ల వందేమాతరం' జాతీయ వేడుకలో భాగమయ్యారు.

## స్వాతి షాపింగ్ మాల్ లో అగ్ని ప్రమాదం

నరసరావుపేట కోటసెంటర్ స్వాతి షాపింగ్ మాల్ లో అగ్ని ప్రమాదం జరిగింది. షాట్ సర్క్యూట్ కారణముతో మంటలు చెలరేగాయి. దాంతో షాపింగ్ మాల్ పూర్తి గా పొగతో నిండిపోయింది. పొగ దట్టంగా కమ్మేయడం తో ఫైర్ సిబ్బంది లోపలకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. రెండవ ఫ్లోర్ లో పొగలు కప్పెయ్యడం తో యాజమాన్యం సిబ్బందిని కింద సెల్లార్ లో ఉంచింది. కొంతమంది మహిళా సిబ్బంది సొమ్మసిల్లి పడిపోయారు. షాపింగ్ మాల్ యాజమాన్యం ఎటువంటి ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదని అధికారులు నిర్ధారించారు. ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పివేసారు. చిత్రీకరించడానికి వెళ్లిన మీడియాని అనుమతించలేదు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయులకు గాయాలు

నెల్లూరు కొడవలూరు మండలం 16వ నెంబర్ జాతీయ రహదారి నార్త్ రాజుపాలెం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. నెల్లూరు నుండి విడవలూరు వెళు న్న మహీంద్రా మాక్సిమో వ్యాన్ ను టపాతోపు జాతీయ రహదారి మలుపు వద్ద కావలి వైపు నుండి నెల్లూరుకు వైపు వెళ్తున్న స్కార్పియో వాహనం ఢీ కొట్టింది. ప్రమాద సమయంలో వ్యాన్ లో విడవలూరు ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులు 9 మంది వున్నారు. ప్రమాదంలో నలుగురు ఉపాధ్యాయులకు గాయాలు అయ్యాయి. అందులో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. × గాయపడిన వారిని నెల్లూరు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కొడవలూరు పోలీసులు సంఘటన స్థలం చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. .

# జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ముమ్మరంగా ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాలు









**జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ అన్ని కాలనీలలో**
**"నా ఓటు నా హక్కు...**
**నేను తప్పక ఓటు వేస్తా.."**
**అంటూ నినదిస్తున్న ఓటర్లు**
**స్వీప్ ద్వారా విస్తృత ప్రచారం తో గతం కంటే అధికంగా ఓటింగ్ నమోదు కు అధికారుల కృషి.**

హైదరాబాద్, నవంబర్ 07, 2025:జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ గెలుపు కోసం ఓ వైపు ప్రచారంతో హోరెత్తుతున్న వేళ...

మరోవైపు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటేలా %SVEEP (Systematic Votersμ Education and Electoral Participation) క్రింద ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని కాలనీలు, కాలేజీలలో మరింత ఉధృతంగా కొనసాగుతున్నాయి.

కాలనీలలో "నా ఓటు నా హక్కు, నా శక్తి.... నేను తప్పక ఓటు వేస్తా " నినాదాలు మారుమ్రోగుతున్నాయి.

ఉప ఎన్నిక లో తమ ఓటును తప్పకుండా వినియోగించుకుంటాం అంటూ తేల్చిచెబుతున్నారు. జూబ్లీహిల్స్ కాలనీల ప్రజలు . ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తు చేస్తూ యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్‌లో పోలింగ్ తేదీతో కూడిన భారీ అవగాహన బెలూన్ ను ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తూ పోలింగ్ తేదీని గుర్తు చేస్తుంది.

నమూనా EVM, VVPAT ప్రదర్శనలు, Voter Helpline, cVIGIL యాప్ వినియోగంపై అవగాహన, అలాగే "వైకుంఠపాళి" ఆటతో ఓటు ప్రాముఖ్యతను సృజనాత్మకంగా వివరిస్తున్నారు. నియోజకవర్గ కాలనీలలో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలను ఓటు వేసేలా చైతన్యం చేస్తున్నారు. ఓటు సౌలభ్యంగా వేసేలా

వృద్ధులు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను వివరిస్తున్నారు. ఈ నెల 11 వ తేదీన

పోలింగ్ ఉండడంతో స్వీప్ కార్యక్రమాలు మరింత ముమ్మరంగా జరిగేలా అధికారులు కృషి చేస్తున్నారు.

ప్రచార కార్యక్రమాలు సరికొత్తగా ఉండడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది.

విస్తృత ప్రచార కార్యక్రమాలతో ఓటరు టర్నౌట్ ఈ సారి గతం కంటే కూడా అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉందనీ అధికారులు భావిస్తున్నారు.

దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో ద్వారా వికలాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ విజ్ఞప్తి చేశారు.

"యువత, మొదటిసారి ఓటు వేయబోయేవారిలో ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యం చేస్తున్నాం. ప్రతి ఓటు విలువైనదే . ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి,"

౦ ఆర్.వి. కర్ణన్, జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి

## క్షుద్ర పూజలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

## పుల్కల్ ఎస్సై విశ్వజన్ మూఢనమ్మకాలను నమ్మొద్దు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 07 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం, గ్రామంలో, బుధవారం కార్తీక పౌర్ణమి రోజు, ముదిమాణిక్యం గ్రామంలో ఉన్న, ఉన్నత పాఠశాల ఆవరణలో, కొందరు గుర్తు తెలియని వ్యక్తులు, శత్రు పూజలు నిర్వహించడంతోపాటు, పాఠశాల ఆవరణలో పట్టువేసి, అందులో నిమ్మకాయలు,కుంకుమ, పసుపు, ఇతర వస్తువులు వేయడంతో, గ్రామంలో ఈ విషయం సంచలనం చోటు చేసుకుంది, ఈ విషయాన్ని గ్రామస్తులు స్థానిక పుల్కల్ పోలీసులకు సమాచారం అందించడంతో, పుల్కల్ ఎస్సై విశ్వజన్,సమాచారం అందుకుని హుటాహుటిన, సంఘటన స్థలానికి చేరుకొని, అక్కడ జరిగిన సంఘటనలను క్షుణ్ణంగా పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇట్టి మూఢనమ్మకాలను ప్రభుత్వం ఏమాత్రం నమ్మదని అన్నారు, కానీ గ్రామస్తులు, స్కూలు ఆవరణలో, గుర్తుతెలియని వ్యక్తులు పట్టు వేసినందువల్ల, తమ పిల్లలను పాఠశాలకు పంపించేందుకు, విద్యార్థుల తల్లిదండ్రులు, తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు, ఈ విషయంపై పుల్కల్ ఎస్సై విశ్వజన్, పాఠశాల ఆవరణలో వేసిన పట్టును క్షుణ్ణంగా పరిశీలించి, తమ పైఅధికారులకు నివేదికను పంపించామన్నారు, కావున గ్రామ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, తమ పిల్లలను ప్రతిరోజు లాగే బడికి పంపించాలని అన్నారు, గ్రామస్తులు ఇలాంటి విషయాలపై, పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు, అతి త్వరలోనే, ముదిమాణిక్యం, గ్రామంలో ఈ మూఢనమ్మకాలపై గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని, పుల్కల్ ఎస్సై విశ్వజన్ అన్నారు, కావున గ్రామస్తులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా, తమ పిల్లలను ప్రతిరోజు యధావిధిగా బడికి పంపించాలని అన్నారు



## శ్రీనగర్ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ లో వందేమాతర గేయ150వ సంవత్సర వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 07 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్ లో స్వాతంత్ర్య సమరంలో ఒక మంత్రంగా భారత జాతిని చ్కెతన్యవంతంగా చేసిన వందేమాతర గేయం నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వందేమాతర గేయ ఆలాపన చేసి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్కెరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని వందేమాతర జాతీయ గేయాన్ని ఆలాపన చేసిన తదనంతరం మాట్లాడుతూ వందేమాతర గేయం బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నిరంకుశ పరిపాలన నుండి భరతమాతకు స్వేచ్చను కల్పించుటకు భారతజాతి సమైక్యత కొరకు ఒక మంత్రంగా పనిచేసిందని తెలియజేస్తూ బకించంద్ర చటర్జీకి జరిగిన ఒక అవమానానికి ప్రతిఘటనగా భరతమాత గొప్పతనాన్ని కీర్తిస్తూ జాతిని సమైక్యపరిచేలా తన ఆనంద్ మఠ్ బెంగాళీ నవలలో సంస్కృత భాషలో నవంబర్ 7, 1875లో బంకించంద్ర ఛటర్జీ వందేమాతర గేయం రాశారని భారత రాజ్యాంగ పరిష్యత్తుచే 1950లో జాతీయగేయంగా తీర్మానించబడి భారత ప్రభుత్వంచే ఆమోదించ బడిరదని తెలియజేశారు వందేమాతర గేయ మరియు స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన విద్యలను అభ్యసించి దేశాభివృద్ధికి పాటుపడాలని దేశ ఔన్నత్యాన్ని ఛాటిచెప్పాలని విద్యార్థులకు తెలియజేసి సామాజిక బాధ్యతతో విద్యార్థుల అభివృద్ధే దేశాభివృద్ధిగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ చక్కటి ప్రణాళికతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలియజేసి అందరికి 150వ జాతీయగేయ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



# వెయ్యేళ్ళు వర్ధిల్లు

పులిపాటి విద్యాసంస్థల అధినేత దంపతులకు తెలుగు రాష్ట్ర జనత విశేష్ వాసవిమాత ముద్దు బిడ్డ పులిపాటికి అభిమానుల ఆత్మీయత శుభాకాంక్షల వెల్లువ ఖమ్మం ఆర్యవైశ్యల ఆణిముత్యం డాక్టర్ పులిపాటి, పద్మప్రియల వివాహ మహోత్సవ సంబురం









**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 7 (ప్రజాబలం)** ఖమ్మం ఆకలితో అలమటించే వారికి పట్టెడన్నం పెట్టి విద్యను అభ్యసించే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ కష్టం ఉన్నచోట ఆ కష్టానికి తీర్చే మానవ రూపంలో ఉన్న దేవుడు అని నిరుపేదల మోములో వెలుగులు నింపుతూ లక్షలాదిమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేసి సమాజంలో సామాజిక తత్వవేత్తగా నిగర్వి్గా..సౌమ్యుడుగా రాజకీయనేతగా విద్యావేత్తగా స్వచ్ఛంద సేవా తత్పరుడిగా సేవా సంస్థల పేరుతో అనేక సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తూ రాజకీయ సామాజిక ఆర్థిక రంగాలలో ఏమాత్రం తీసిపోని వారు ఉన్నారంటే వారే మన తెలంగాణ ముద్దుబిడ్డ. ఇంతకు వారెవరో చెప్పనే లేదు కదు. ఇంకెవరండి...మన డాక్టర్ పులిపాటి ప్రసాదే... నిరుపేద విద్యార్థుల మోముల్లో విద్యా కుసుమాలు పూయి%శీ%చిన మహోన్నత వ్యక్తి మన పులిపాటి.. ఆర్యవైశ్యుల ఆణిముత్యం కూడా ఈయనే.. ఇహ పర లోకాలలో పుణ్య ప్రాప్తి లభించాలని భావించే వ్యక్తిగా అన్నార్థులు తమ సహాయార్థం కోసం వచ్చిన వారికి అండగా సామాన్య ప్రజల సమస్యల పరిష్కారంలో అన్నగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ నిలుస్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇంతకీ పులిపాటి ప్రసాద్ గురించి ప్రస్తావన ఎందుకు వస్తుందనే కదా మీ సందేహం.తన వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా ఖమ్మం పురవీధులన్నీ సామాజిక సేవలలో అన్నదానాలు పండ్లు పంపిణీ.రక్త దాన కార్యక్రమాలు ఇతర వినోద కార్యక్రమాలు అంబరానంటాయి. డాక్టర్ పులిపాటి ప్రసాద్ – పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుక సందర్భంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కనకదుర్గ మాత ఆశీర్వచన దర్శనం కోసం వెళ్లగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆత్మీయులు, అభిమానులు ఆయన వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తన విద్యా సంస్థల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు సైతం తమ చైర్మన్, తమ విద్య సంస్థల అధినేత వెయ్యేళ్ళు వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు.సామాజిక సేవల సందర్భాన్ని విద్యార్థులు కనులారా వీక్షించి ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్ లో ముమ్మరం చేయాలని తమ విద్యారంగం పట్ల ఉన్నత ప్రమాణాలతో తమను అభివృద్ధి వైపు నడిపించే విధంగా కృషి చేయాలని తమ చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ పద్మప్రియలు ఆయు రారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వెలసిల్లాలని విద్యార్థులు సైతం భగవంతుని కోరుకున్నారు శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతంలో గల పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ లో తన అభిమానులు విద్యార్థులు ఉద్యోగ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి తన బాస్ చల్లంగా ఉండాలంటూ ఆశీర్వచనాలు దీవెనలు ప్రార్థనలతో పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ ప్రాంగణం మురిసిపోయింది. పులిపాటి ప్రసాద్ విద్యాసంస్థల అధినేత ఖమ్మం పుర సమితి మహాత్మా గాంధీ ఫౌండేషన్ ఖమ్మం పౌరసమితి ఆధ్వర్యంలో పులిపాటి ప్రసాద్ పద్మప్రియ వివాహ మహోత్సవ వేడుకలు ఉదయం 8.30 నిమిషములకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఘనంగా పూజలు జరిగి ఆశీర్వచనం పొంది కనకదుర్గా మాతా దీవెనలకోసం పయనమయ్యారు. ఉదయం 9.30 నిమిషములకు మామిళ్లగూడెం వినాయక ఆలయం లో ఆయన అభిమానులు పూజలు నిర్వహించారు

# అనాధికార కప్పం కట్టని వారిపై దౌర్జన్యం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 అక్టోబరు 2025**ఒక ప్రముఖ పత్రికలో వచ్చిన వార్తను తమకు అనుకూలముగా మలుచుకొని మణికొండ మున్సిపల్ అధికారులు తమకు అనాధికార కప్పం కట్టని చిరు వ్యాపారులపై మాత్రమే దౌర్జన్యం చేస్తూ వారినీ ఇబ్బందుల పాలు చేస్తున్నారు కానీ అనధికార కప్పం కట్టేవారు రోడ్డులను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న కూడా నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రం కాగా రోడ్డులను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న అందరిపై సమన్యాయం చేయడం లేదని ప్రజా సౌకర్యార్థం రహదారి ప్రజలకు ఇబ్బంది లేకుండా చుడాల్సిన కనీస బాధ్యత స్థానిక మునిసిపల్ అధికారులు చేపట్టాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అందె లక్ష్మణ్ రావు, ఆలస్యం నవీన్ కుమార్, బొడ్డు శ్రీధర్ డిమాండ్ చేస్తున్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ లో 'వందే మాతరం' 150 ఏళ్ల సంస్మరణోత్సవం..!



**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 07:**జాతీయ గేయం 'వందేమాతరం' 150వ సంస్మరణ కార్యక్రమాన్ని బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ 'వందే మాతరం' పూర్తి గేయాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ 2025తో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయని, స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చి.. నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న చిరతరమైన ఈ గేయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్మరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన జాతీయ గేయం 'వందే మాతరా'న్ని 1875 నవంబరు 7న అక్షయ నవమి శుభ వేళ బంకించంద్ర ఛటర్జీ రచించారని.. బలానికి, శ్రేయస్సుకు, దైవత్వానికి స్వరూపంగా మాతృభూమిని కీర్తించే ఈ గేయం.. దేశ ఐక్యత, ఆత్మగౌరవ స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణ అనతికాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా నిలిచిందన్నారు.

# బి.ఆర్.ఎస్ కు పట్టం కట్టడానికి కంకణ దారులైన ప్రజలు





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 అక్టోబరు 2025**స్వర్గీయ మాగంటి గోపినాథ్ మరణం తరువాత జూబ్లీహిల్స్ ప్రజలు అపరి శుభ్రతతో కూడిన వీధుల వలన పిల్లలు వయోజనులు అనారోగ్యం పాలవుతున్నారని, ఇతరాత్ర చిన్నా పెద్ద ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు నానా అవస్తలు పడుతున్నామని తమ వ్యధను తెలియ జేసినారు.

ఈ సందర్భముగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా షేక్పేట డివిజన్ అంతర్గతంగా మణికొండ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ,జనరల్ సెక్రెటరీ గుట్టమీది నరేందర్ పర్యవేక్షణలో ఇంటింటికీ ప్రచారానికి వస్తున్న బి.ఆర్.ఎస్ కార్యకర్తలతో కూడా తమ ఇతి బాధలను తెలియ జేసినారు. ఇట్టి ఇబ్బందులు తొలిగి పోవాలంటే బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం కార్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూరుస్తామని ప్రజలు కంకణాదారులై ఉన్నామని వ్యక్తం చేశారు. గురువారం రోజున ప్రచారంలో పాల్గొన్న సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, యాలాల కిరణ్, ఎం.బాబురావు స్థానికులు వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్, మల్లికార్జున్, రవికుమార్, విగ్నేష్, ముషీరాబాద్ నుండి ఎస్టీ ప్రేమ్సా బి.కిరణ్ కుమార్, వెంకటేష్, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

# 150 సం. ల వందే మాతరం





**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 7:**"వందే మాతరం" జాతీయ గీతాన్ని బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గేయాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గేయాన్ని సామూహికంగా ఆలపించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టిఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎం కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 7:**మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య హాజరై 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయం లోని అధికారులు మరియు ఉద్యోగులు అందరూ కలసి వందేమాతరం గేయం ఆలపించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, డి.వై మేనేజర్, ఐ.టి రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జిఎం కార్యాలయం ఉన్నత అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# భారతీయులను ఒక్కటి చేసిన వందేమాతరం గీతం మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 7:**యావత్ భారతాన్ని ఒక్కటి చేసి భారతీయులందరినీ కూడా ఒక్కతాటిపై నడిపించి స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం వందేమాతరం అని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. వందే మాతరం గీతానికి నేటికీ 150 ఏళ్లు నిండిన సందర్భంగా శుక్రవారం మందమర్రి మునిసిపాలిటీ లో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి గీతం ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్ద తరంగం వందేమాతరానికి 150 వసంతాలు నిండాయని తెలిపారు. నవంబర్ 7, 1875న బహిమ్ చంద్ర చటర్జీ పాటను స్వరపరిచి దేశానికి అందించగా జనవరి 24, 1950లో జాతీయ హెూదాను కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి, వినీత్, జూనియర్ అసిస్టెంట్లు బి. ప్రదీప్ కుమార్, వినయ్ శామ్యూల్, ఎలక్ట్రీషన్ ఎం. కుమారస్వామి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు మరియు తదితర మున్సిపల్ సిబ్బంది మరియు ఆయుర్వేద వైద్య సిబ్బంది సహా హాజరై సామూహిక వందేమాతరం గీతాలాపన చేసారు.

# బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమేసాధ్యం

## జూబ్లీహిల్స్ ప్రచారంలో కోరం కనకయ్య మల్లి బాబు యాదవ్

**ఉమ్మడి ఖమ్మం ప్రతినిధి నవంబర్ 07 (ప్రజాబలం)** రాజకీయాలు వర్గాల కతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ పార్టీలోనే నిజ మైన







రాజకీయ ప్రజాస్వామ్యం ఉందని, కావున బీసీ బిడ్డ నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లకు పిలుపు నిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయంగా వేడెక్కిస్తుంది. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు అగ్నిపరీక్ష గా మారింది. కేవలం మూడు రోజుల్లో మాత్రమే ప్రచారం ముగియ నుండగా అధికార ప్రతిపక్షాల మధ్య ప్రచార హెూరు విమర్శల హెూరు కొనసాగుతూ ఉంది. అన్ని పార్టీల ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ ప్రచారంలో నిమగ్నమయ్యారు ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గము నుండి ఎమ్మెల్యే కోరం కనకయ్య, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫతే మహమ్మద్ లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఎందుకు ఓటెయ్యాలి అనే విషయాన్ని ప్రచారం చేయడం జరిగింది శుక్రవారం నాడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రెహమత్ నగర్ బోరబండ కృష్ణానగర్ ఎర్రగడ్డ ఏరియా లో జరిగిన ప్రచారం సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య ధనియాకుల హనుమంతరావు దేగల రాజు వేల్పుల కుమార్ మూల మధుకర్ రెడ్డి వీరబాబు గుజ్జర్లపూడి రాంబాబు చింటూ శివ రేళ్ల పద్మ నల్లమోతు లక్ష్మయ్య ముసలయ్య రంగారావు మరియు తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ థామస్ పాఠశాలలో స్పోర్ట్స్ డే.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా తెలియాలి. ప్రతీ పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించి, వారిని ఆ దారిలో ప్రోత్సహించాలి.



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 7** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని, క్రీడలతో కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని ట్రస్మా అధ్యక్షులు పుల్లూరి సంపత్ రావు అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట లోని సెయింట్ థామస్ పాఠశాలలో స్పోర్ట్స్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపడం వల్ల చెడు మార్గాలకు దూరమవుతారని, తద్వారా బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవచ్చునన్నారు. పాఠశాల కరస్పాండెంట్ %డ% ప్రిన్సిపాల్ ఫాదర్ శరన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహించడం సెయింట్ థామస్ పాఠశాల ముందుంటుంది అని అన్నారు. ఎస్ జి ఎఫ్ క్రీడల్లో జమ్మికుంట మండల స్థాయి అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో నిలిచారు, వాలీబాల్ రెండో స్థానంలో నిలిచారు, రన్నింగ్ 800 మీటర్



రెండు స్థానంలో నిలిచారు, జిల్లా స్థాయిలో సెయింట్ థామస్ విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం గీతా లాపన



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 7**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో శుక్రవారం రోజున వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించా లనే ఉద్దేశంతో ఈరోజు పారిశుధ్య కార్మికులు మున్సిపల్ అధికారులతో ఘనంగా వందేమాతరం గీతా లాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి,జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్,సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం,వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వినూత్న కార్యక్రమం



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 7** జమ్మికుంట, హుజురాబాద్ వైపుగా వెళ్ళే రహదారిలో డివైడర్స్ కు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రహించి సాలిడ్ వేస్ట్ రూల్స్ ప్రకారం రెడ్యూస్, రియూస్, రీసైక్లింగ్ నుండి జమ్మికుంట మున్సిపాలిటి వాహనాలకు ఉపయోగం లేని వాహనాల టైర్లతో డివైడర్స్ కు కోటేషన్ లతో గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట నుండి హుజూరాబాద్ కు వెళ్లే డివైడర్స్ సమీపంలో చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాటిని అరికట్టేందుకు మున్సిపల్ వాహనాల ఉపయోగం కాని టైర్లను డివైడర్లకు రంగులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పనికిరాని టైర్లను రియూజ్ చేసి ఇటువంటి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు దీనివల్ల రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డిఆర్ సిసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల పారిశుధ్య కార్మికులు వాటిని రియూస్ చేసి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వారికే అదే విధంగా చూస్తున్నామని, ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, కార్మికులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# సరికొత్త విధానంతో మోకాల నొప్పులకు శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 07 (ప్రజాబలం)**ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ డాక్టర్ సునీల్ దాచేపల్లి మాట్లాడుతూ మోకాలు మార్పిడి అనేది ఇప్పుడు కామన్ అయిందని ఫిజియోథెరపీ చేసిన్నే బాగా నొప్పులు మరియు బెడ్ రెస్ట్ తీసుకోవాలని నెలలు తరబడి ట్రీట్మెంట్ చేయించుకున్న తర్వాతకూడా ఫెయిల్ అయ్యే అవకాశాలు ఉంటాయని ప్రజలలో చాలామందికి ఎన్నో అపోహలు ఎన్నో భయాలు ఉన్నాయి ఇప్పుడు నిజంగా చెప్పాలంటే మోకాలు మార్పిడి అనేది విజయవంతమైన ఆపరేషన్ అని అన్నారు మోకాల నొప్పులకు ట్రీట్మెంట్ చేసుకున్న తర్వాత చాలామందికి నొప్పి రిలీఫ్ వచ్చి నార్మల్ లైఫ్ లాగానే తమ పనులు తాము చేసుకుంటున్నారు ప్రపంచంలోనే ప్రతి సంవత్సరం లక్షల్లో మోకాల నొప్పుల ఆపరేషన్లు అవుతున్నాయి .మోకాలు మార్పిడి చేసుకోవడం ద్వారా చాలా లాభాలు ఉన్నాయని నొప్పులు తగ్గిపోయి రిలీఫ్ గా ఉంటారు అనవసరంగా నొప్పుల మందులు వాడకుండా కిడ్నీలు కాపాడుకోవచ్చు . ప్రతికినంత కాలం వాళ్ళు కాల మీద వాళే నడవచ్చు మోకాలు నొప్పి వచ్చాక మెడికల్ ఫిట్నెస్ ఫిజికల్ ఫిట్నెస్ లేకపోతే ఆపరేషన్ చేయడం కుదరదు జీవితాంత కాలం మంచం మీదనే ఉండాల్సి వస్తది ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ ఏందంటే రోబోటిక్ సర్జరీ ఇది ప్రస్తుతం చేసే మోకాల మార్పిడి కంటే ఆధునిక పద్ధతి నడిచేటప్పుడు అడుగులు ఒకటి లేదా రెండు డిగ్రీల తేడాలు వేస్తే తొందరగా మోకాళ్ళ చిప్పలు అరిగిపోతాయి రోబోటిక్ సర్జరీ ద్వారా అయితే ఒకటి లేదా రెండు డిగ్రీల తేడాలలో అడుగులు వేస్తే చిప్పలు అరగవు తేడా రాకుండా ఉంటుంది కొత్త చిప్పలు ఎక్కువ రోజులు మనకు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు వరకు రావచ్చు . రోబోటిక్ సర్జరీకి చేసే గాయం చిన్నగా ఉంటుంది , నొప్పి తక్కువ ఉంటుంది , లోపల కట్ చేసేది కూడా తక్కువగా ఉంటుంది . తొందరగా నడవడం జరుగుతుంది . రోబోటిక్ సర్జరీ చేసిన నాలుగు గంటల నుండే నడవచ్చు రెండు నుండి మూడు రోజుల్లో హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయ్యి వెళ్లిపోవచ్చు ఫిజియోథెరపీ చేసే సమయంలో నొప్పులు తక్కువగా ఉంటాయి ఆ తర్వాత క్రింద కూర్చోలేము అని పేర్కొన్నారు కావున సరికొత్త విధానంతో మోకాల నొప్పులకు శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం అని అన్నారు

# వేములవాడలో నిరుపేద చిన్నారులకు ఏఎస్పి చేతుల మీదుగా గౌనుల పంపిణీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి బేడ బుడగ జంగాల కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు వేములవాడ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శేషాద్రిని రెడ్డి ప్రత్యేకంగా తయారు చేపించిన గౌనులను పంపిణీ చేయడం జరిగింది.

ఇట్టి గౌనులను ఏఎస్పి శేషాద్రిని రెడ్డి స్వయంగా చిన్నారులకు అందజేశారు. పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు కొత్త దుస్తులు అందించాలనే సదుద్దేశంతో ఈ గౌనులను తానే స్వయంగా తయారు చేయించి పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.

వేములవాడ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే ఏఎస్పి శేషాద్రిని రెడ్డి సేవా దాతృత్వం పై హర్షం వ్యక్తం చేస్తున్న వేములవాడ పట్టణ ప్రజలు. ఈ గౌనుల పంపిణీ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సహాయ కార్యక్రమాలు మరికొందరికి ప్రేరణగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం పై బేడ బుడగ జంగాల కాలనీవాసులు, నిరుపేద కుటుంబాలు ప్రత్యేకంగా ఏఎస్పి శేషాద్రిని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# సమి కార్స్ ఆఫీస్ ను ప్రారంభించిన మక్కా మస్జిద్ కమిటీ సభ్యులు



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 07 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న సమీకృత రైతు బజార్ లో మహమ్మద్ సమీయుద్దీన్ ఆధ్వర్యంలో సమీ కార్స్ ఆఫీస్ ను మక్కా మస్జిద్ కమిటీ సభ్యులు సయ్యద్ సలీమ్, ఉమర్, సదర్ సాహెబ్ ముఫతి తదితరులు పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఈ యొక్క సమి కార్స్ సంస్థ మునుముందు అభివృద్ధి చెందాలని వినియోగదారులకు మంచి సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా సమి కార్స్ అధినేత మహమ్మద్ సమీఉద్దీన్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం నగర కార్ బజార్ యూనియన్ నాయకులు రామేశ్వరరావు రమేష ఉపేందర్ అంజి వెంకన్న నాగేందర్ తూముల మురళీధర్ మంజీరా నరసింహారావు సిటీ ట్రావెల్స్ ప్రభాకర్ అజ్జిని రమేష్ లింగయ్య జహూర్ బస్సు ట్రావెల్స్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## చోరీ మొబైల్స్ అమ్మెవారి వివరాలు ఇవ్వాలి

ఏలూరు చోరీ చేసిన మొబైల్స్ అమ్ముకానికి వచ్చిన వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ సూచించారు ఏలూరు నగరంలోని మొబైల్ అమ్మకపు దుకాణదారులతో శుక్రవారం మధ్యాహ్నం ఏలూరు డిఎస్పి, తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొబైల్ అమ్మడానికి వచ్చే వారి వద్ద నుండి ఆధార్ కార్డు మిగిలిన వివరాలు కచ్చితంగా తీసుకొని మాత్రమే కొనలని ఆయన సూచించారు.

## కర్లపాలెం లో అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు

కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలోని ఒక వృద్ధ మహిళకు 10 కేజీలు బియ్యంను ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ, పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహిద్దీన్ బేగ్, ఆర్మీ బాజి, షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# బస్సులలో సిట్టింగ్ కెపాసిటి కన్న ఎక్కువ మంది ప్రయాణికులు రవాణా చేయడం వల్ల ప్రమాదాలు

## ఖమ్మం రీజయన్ అద్దె బస్సుల యాజమానుల సంఘం నాయకులు టి.జి.యస్.ఆర్.టి.సి ఖమ్మం రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం







**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 07 (ప్రజాబలం)** బస్సులలో సిట్టింగ్ కెపాసిటి కన్న ఎక్కువ మంది ప్రయాణికులు రవాణా చేస్తున్నారని దీనివల్ల యాక్సిడెంట్ లు అవుతున్నాయని అన్నారు టి.జి.యస్.ఆర్.టి.సి. వారు ప్రవేశపెట్టిన మహిళా పథకము వచ్చిన దగ్గర నుండి మా యొక్క బస్సులలో మేము సిట్టింగ్ కెపాసిటి కన్నా ఎక్కువ మంది ప్రయాణికులు ప్రయాణించుట వలన మాకు డిజిల్ మైలేజ్ సరిపడ రాకపోయినను డ్రైవర్లు ఎంత ఇబ్బంది పడుతున్నారు టైర్లు పగులుతున్నాను మరియు మెయింటనెన్స్లో ఎంత నష్టము వచ్చినను టి.జి.యస్.ఆర్.టి.సి.ని దృష్టిలో పెట్టుకొని మేము ప్రయాణికులను గమ్యమునకు తీసుకెళ్తున్నాము మహలక్ష్మీ పథకము వచ్చినప్పటి నుండి ప్రయాణికుల రద్దీవలన మరియు రోడ్డు బాగలేకపోవుటవలన ప్రమాదములు అధికముగా జరుగుచున్నవి ప్రమాదము జరిగినప్పుడు బస్సులో అధికముగా కెపాసిటి మించి ప్రయాణికులు వుండుటవలన ఉదాహరణకు మీర్జాగూడ ప్రమాదములాంటిది జరిగినప్పుడు ఇనెన్స్ కంపెనీవారు ఇనెన్స్ ఇవ్వము అని చెప్పుతున్నారు ఇలాంటి కేసులు ఇంతకు ముందు కూడా జరిగినవి . అట్టి వాటికి ఇనెన్స్ ఇవ్వము అని బాస్సు యజమానులకు నోటిసులు కూడా ఇచ్చారు అట్టి విషయమును మేము రాష్ట్ర సంఘము తరుపున చాలాసార్లు పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినాము. అయినను టి.జి.యస్.ఆర్.టి.సి. వారి నుండి అధికారికముగా మాకు ఎటువంటి హామి దొరకలేదు మరియు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వము డ్రైవర్లను మరియు యజమానులను బాధ్యులను చేస్తాము అని విలేకరుల సమావేశంలో తెలియజేస్తున్నాము . మేము అగ్రిమెంట్లో తెలిపిన ప్రకారముగా కాకుండా అధికముగా ప్రయాణికులను గమ్యమునకు చేర్చటము మేము చేస్తున్న నేరమా , ఇది కాకుండా అధికముగా ప్రయాణికులు బస్సులో వుండుటవలన ఒక్కక్కసారి టర్నింగ్లలో మరియు గుంటలువుండుటవలన మరియు సడన్గా ఏదైన అడ్డము వస్తేనో లేక రోడ్డు క్రాసింగ్లలో బ్రేక్ వేయవలసి వస్తేనో బస్సులో నిలబడివున్న ప్రయాణికులందరు ఒక సైడుకు వరిగి బస్ కంట్రోల్ తప్పి యాక్సిడెంట్లు అధికరముగా అవుటకు కారణము అవుచున్నవి మరియు బస్సులు తక్కువగా వుండుటవలన కూడా జరుగుచున్నవి పై విషయములు అన్ని దృష్టిలో వుంచుకొని మా బస్సులలో అధికముగా ప్రయాణికులు రవాణా చేయకుండా సిట్టింగ్ కెపాసిటి వరకే అనుమతి ఇప్పించగలరని కోరుతున్నానము . అట్లచేయని యెడల మేము బస్సులలో అధిక ప్రయాణికులను రవాణా చేయలేమని అలాగే వుంటే ది.24-11-2025 తేది నుండి బస్సులను ఖమ్మం రీజయన్ మొత్తం నడపలేమని తెలియజేయుచున్నాము ఈ కార్యక్రమంలో టి ఎస్ ఆర్ టి సి హెర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నకిరికంటి సత్యంబాబు ప్రధాన కార్యదర్శి పైయుడిపల్లి రవికుమార్ భద్రాచలం కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చంద్ర రామకృష్ణ ప్రధాన కార్యదర్శి కునాల శ్రీనివాసరావు ఖమ్మం డిపో నుంచి సూరంపల్లి నరేందర్ నల్లమోతు రమేష్ కర్ణాటక సీతారాములు సత్తుపల్లి డిపో నుంచి పుల్ల సుబ్బారావు వనమ శ్రీనివాసరావు మధిర డిపో నుంచి ఏవి రావు భద్రాచలం డిపో నుంచి కే కొండబాబు , సిహెచ్ శ్రీనివాస ప్రసాద్ మణుగూరు డిపో నుండి నామ రమేష్ రీజయన్ అద్దె బస్సుల యాజమానుల సంఘం నాయకులు పాల్గొన్నారు

# బ్యాంకు లోన్ కట్ట నందున ఇంటికి తాళం వేసినా అధికారులు, రోడ్డున పడ్డ వృద్ధ దంపతులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామ పంచాయితీ అనుబంధ గ్రామమైన రాజా నగర్ కు చెందిన మల్లారం శ్రీనివాస్ తనకున్న ఇంటిపై కరీంనగర్ ప్రైవేట్ బ్యాంకులో తల్లితండ్రులకు తెలియకుండా హౌసింగ్ లోన్ 14 లక్షలు తీసుకోవడం జరిగింది. అట్టి లోను పొందిన శ్రీనివాస్ బ్రతుకు తెరువు నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళాడు. రాజా నగర్ లో ఉన్న మల్లారం శ్రీనివాస్ పేరుపై ఉన్న ఇంటిలో అతని తండ్రి మల్లారం రాజయ్య పోచవ్వ వృద్ధ దంపతులు నివాసం ఉంటున్నారు. మల్లారం శ్రీనివాస్ ప్రతి నెల చెల్లించవలసిన బ్యాంకు లోన్ డబ్బులను గత సంవత్సరం నుండి చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు ఎన్నిమార్లు నోటీసులు పంపిన వాటికి సమాధానాలు కూడా ఇవ్వకుండా గల్ఫ్ లో ఉండడం జరిగింది. కరీంనగర్ బ్యాంక్ అధికారులు విసిగి వేసారి కోర్టు నాశ్రయించగా అట్టి ఇంటిని కోర్టు ద్వారా బ్యాంక్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదే ఇంటిలో నివసిస్తున్న మల్లారం రాజయ్యబిపోచవ్వ దంపతులను అధికారులు వారి సామాన్లను రోడ్డుపైన వేసి అట్టి ఇంటికి తాళాలు వేయడం జరిగింది. వృద్ధాప్యంలో ఉన్న మల్లారం రాజయ్యబిపోచవ్వ దంపతులు ఏ ఆసరా లేక గత రెండు రోజులుగా రోడ్డుపైనే నివసిస్తున్నారు. ఇట్టి విషయమై మల్లారం రాజయ్యబిపోచవ్వ దంపతులు వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో సంప్రదించగా కోర్టు పరిధిలో ఉంది కాబట్టి మేము ఏమి చేయలేమని, అట్టి సమస్యను కోర్టులోనే పరిష్కరించుకోవాలని పోలీసులు తెలపడం జరిగింది.



వృద్ధ దంపతులకు చేతిలో చిల్లిగవ్వలేక, రాత్రి చలికి వణుకుతూ దినదిన గండంగా బ్రతుకును ఈడుస్తున్నారు. రాజనగర్ గ్రామస్తులు ఎవరైనా దయ తలచి ఒక ముద్ద అన్నం పెడితే అదే తింటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. గల్ఫ్ దేశంలో ఉన్న మల్లారం శ్రీనివాస్ ను ఫోన్లో సంప్రదించగా అతను ఫోను లిఫ్ట్ చేయడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. కొడుకు చేసిన నిర్వాకానికి వృద్ధ దంపతులు కష్టాల్లో పడ్డారు. వృద్ధ దంపతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వేములవాడ పాలిటెక్నిక్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమం.

## ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేములవాడ పట్టణ సిఐ విద్యార్థిని, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది ఒక నేరపూరిత చర్య అని, ఇట్టి చర్య వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన విద్యార్థులకు స్పష్టం చేశారు. ర్యాగింగ్ లో పాల్గొనే విద్యార్థులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, విద్యార్థి జీవితాలపై, భవిష్యత్తుపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ర్యాగింగ్ అనేది తీవ్రమైన నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యార్థిని, విద్యార్థులు సమాజంలో బాధ్యతయుతంగా ప్రవర్తించాలని, జూనియర్ మరియు తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో ర్యాగింగ్ పట్ల ఉన్న అపోహలను తొలగించి, దాని దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించడానికి ఎంతో గానో ఉపయోగపడింది. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థుల భయం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని కాలేజీ ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ సభ్యులు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో వందేమాతరం గీతం 150 ఏండ్ల సందర్భంగా గీతాలాపన.

## వందేమాతరం గీతం దేశభక్తికి శాశ్వత ప్రతీక, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.



**వేములవాడ టౌన్,(ప్రజాబలం),** వందేమాతరం గీతం రచించబడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులతో కలిసి ముకుమ్మడిగా వందేమాతరం గీతాలాపన చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్సాహభరితంగా ఈ వేడుకలు జరుగుతున్నాయని, బంకీం చంద్ర చటర్జీ 1875 సంవత్సరంలో రచించిన ఈ గీతం స్వాతంత్ర సమరయోధులకు ప్రేరణ ఇచ్చిందని,"వందేమాతరం"అనే మంత్రం అప్పటి యువతలో దేశభక్తిని రగిలించింది అని, ఈ గీతం భారత జాతీయ ఉద్యమానికి ఆత్మగా నిలిచిందని, ఇది కేవలం ఒక పాట కాదు ఇది దేశ ప్రేమ, త్యాగం, ఐక్యతలకు ప్రతీక అని సీఐ తెలిపారు.



ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాం, కానిస్టేబుళ్లు వెంకటేష్, శ్రీనివాస్, సతీష్, ఆరీష్, రమేష్, లహరి ప్రియ, వినయ్ లు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com